నల్లగొండ ప్రభాత వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 14, ఫిబ్రవరి 2023 | 16 పేజీలు



# ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి



2లో...



# తీరనున్న.. ఆకలి బాధలు

రేపటి నుండి పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం

నిధులు విడుదల చేసిన ప్రభుత్వం

**నడిగూడెం, ప్రభాతవార్త : పదో తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు ఉపాధ్యాయులు. పాఠశాల సమయానికి ముందు గంట సేపు, ముగిసిన అనంతరం మరో గంటసేపు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. కాగా ఉదయం, సాయంత్రం ఎలాంటి అల్పాహారం అందకపోవడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులు పడుతున్నారు. చదువుపై ఏకాగ్రత ఉండడం లేదు. దీంతో ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈ నెల 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందించేందుకు సర్కార్ నిధులు విడుదల చేయడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ఒక వైపు ప్రభుత్వం మరోవైపు విద్యాశాఖ ఉన్నతాధికారులు అనేక చర్యలు తీసుకుంటున్నారు. విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టి అందజేస్తున్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో





వివరాలు 2 లో..





సర్కారు సూచనలు..

# పట్టించుకోని బ్యాంకర్లు

రైతులకు తప్పని లీగల్ నోటీసులు

లబోదిబోమంటున్న అన్నదాతలు

గుండాల, ప్రభాతవార్త : రుణమాఫీపై ఒక స్పష్టతను ఇస్తూ ఇటీవల ప్రభుత్వం బ్యాంకర్‌లకు పలు సూచనలు ఇస్తూ ఆదేశాలు ఇచ్చినా బ్యాంకర్లు పట్టించుకోవడం లేదు. పాత రుణాలు మాఫీ కాక కొత్త రుణాలు పుట్టక వ్యవసాయ రైతులు అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్నారు. పాత రుణాల మాఫీ కాక కొత్త రుణాలు దొరకక వ్యవసాయ రైతాంగం బ్యాంకుల్లో డిఫాల్టర్‌ల జాబితాలో చూపిస్తుండడంతో వ్యవసాయ రైతాంగం ఉక్కిరి బిక్కిరి అవుతుంది. వాస్తవంగా ప్రభుత్వ ఎన్నికల హామీల్లో భాగంగా డిశంబర్ 11, 2018 లోపు ఒక లక్షరూపాయలలోపున్న పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు హామీలు కురిపించారు. ఇచ్చిన హామీల మేరకు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. మాఫీ చేయనున్న ఒక లక్షరూపాయలలలోపు ఉన్న రుణాలను నాలుగు దఫాలుగా రైతుల ఖాతాలో జమ చేయనున్నట్లు విధి విధానాలను ఖరారీ చేసి బ్యాంకర్లకు ఆదేశాలు జారీ చేశారు.

2 లో..



2లో...

# ప్రజావాణి అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

నల్లగొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన ఆర్జీలను పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్



# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్పించవద్దు: ఆర్డీఓ

మిర్యాలగూడ అర్బన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఈనెల 18న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య అన్నారు.

2లో...

# ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి

2కె వాక తాన్‌ను ప్రారంభించిన కలెక్టర్ ఎస్. వెంకట్‌రావు

సూర్యాపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: సమాజంలో ప్రతి ఒక్కరూ ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిచుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. మోహన్‌రావు అన్నారు. ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ట్యాంక్‌బండ్ బతుకమ్మ చౌరస్తా నుంచి గాంధీ పార్క్ వరకు లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ అద్యక్షతన చేపట్టిన 2కె వాకతాన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు వినియోగదారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ అన్నారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ టీ. కృష్ణమోహన్, డీఎస్‌పీ నాగభూషణం, డియఫ్ఓ సతీష్, మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డి, ఏడిఏ రామారావు, డివైఎస్ఓ వెంకటరెడ్డి, స్‌బిఐ కో ఆపరేటివ్, యాక్సిస్ బ్యాంకులతో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.



2లో...

# తీరనున్న ఆకలి బాధలు

**(మొదటి పేజీ తరువాయి..)**

2022-23 విద్యా సంవత్సరంలో 8వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి విద్యార్థులు ఆంగ్ల భాష పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. నూతన భోదనా పద్దతులు అవలంబించేలా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భోదన చేసేలా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ సమర్థవంతంగా అమలువరుస్తుంది. అంతే కాకుండా పాఠశాలల్లో కార్పొరేట్ తరహాలో సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మన ఊరు మన బడి పథకం ప్రవేశపెట్టింది. ప్రభుత్వం నాధులు కూడా మంజూరు చేసింది. పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు - మన బడి పథకం కింద పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెలాఖరు నాటికి పనులన్నీ పూర్తిగావించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చే విధంగా కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేసేలా చర్యలు తీసుకుంటుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కానున్నాయి. ఈ నేపధ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు గాను ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. 2019లో కరోనా కారణంగా వరుసగా రెండు విద్యా సంవత్సరాలు వార్షిక పరీక్షలు నిర్వహించకుండానే ఇంటర్నల్ మార్కుల ఆధారంగా విద్యార్థులను పాస్ చేశారు. గడిచిన విద్యా సంవత్సరంలో 70 శాతం సిలబస్‌తోనే వార్షిక పరీక్షలు నిర్వహించారు. 50 శాతం ఛాయిస్ ఇవ్వడంతో విద్యార్థులకు ఉపశమనం కలిగింది. దీంతో పరీక్షలు మంచిగా రాసి ఉత్తీర్ణులయ్యారు. ఈ విద్యా సంవత్సరం జూన్ నెల నుండే తరగతులు నిర్వహిస్తూ 100 శాతం సిలబస్ పూర్తిగావించారు. రివిజన్ కూడా చేస్తున్నారు. వార్షిక పరీక్షల్లో నూరు శాతం సిలబస్‌తో ఈ ఏడాది ప్రశ్నాపత్రాలు ఇవ్వనున్నారు. ఈ క్రమంలో పదవ తరగతిలో నూరు శాతం ఫలితాలు సాధించాలనే ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ పరీక్షలకు సిద్దం చేస్తున్నారు. 2022, డిసెంబర్ మొదటి వారం నుండి రోజు రెండు గంటలు ప్రత్యేక తరగతులు నిర్వహించేలా షెడ్యూల్ నిర్వహించి అమలు చేస్తున్నారు. పాఠశాల సమయానికి ముందు గంట సేపు, పాఠశాల ముగిసిన అనంతరం మరో గంటసేపు సబ్జెక్టుల వారీగా ప్రత్యేక తరగతులు కొనసాగుతున్నాయి. అల్పాహారం అందకపోవడంతో విద్యార్థులు ఆకలి మంటలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ఎలాంటి అల్పాహారం ఇవ్వకపోవడంతో విద్యార్థులు నీరసపడుతున్నారు. చదువుపై ఏకాగ్రత ఉండడం లేదు. దీంతో ప్రత్యేక తరగతుల నిర్వహణ సమయంలో విద్యార్థులకు అల్పాహారం అందజేయాలని నిర్ణయించింది. నిధులు మంజూరు చేసింది. ఈ నెల 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కొక్క విద్యార్థికి రోజుకు రూ.15 చొప్పున వెచ్చించి అల్పాహారం అందించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. అల్పాహారానికి మంజూరైన నిధులు స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీల ఖాతాల్లో జమ చేయనున్నారు. ఏప్రిల్ 3 నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు జరగనున్నందున ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 1 వరకు అల్పాహారం అందజేయనున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల దాతలు ముందుకు వచ్చి కొంత మేరకు అల్పాహారం అందిస్తున్నప్పటికీ ఎక్కువ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందడం లేదు. ఈ క్రమంలో ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఇతర రాష్ట్రాల ప్రజలు కేసిఆర్ పాలన కోరుకుంటున్నారు

**కేతేపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి ఇతర రాష్ట్రాల ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కేతేపల్లి పట్టణ కేంద్రంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్నపలు అభివృద్ధి పనులకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం ఆయన శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ ,నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర రాష్ట్రాలవారు కెసిఆర్ పాలన కోరుకుంటున్నారని అన్నారు.రైతు బంధు,రైతు భీమా,కళ్యాణ లక్ష్మి, షాదిదీముబారక్ , కెసిఆర్‌కిట్ తదితర పథకాలు తెలంగాణా రాష్ట్రంలో మాత్రమే అమలవుతున్నాయని, మరే ఇతర రాష్ట్రాల్లో లేవన్నారు.స్థానికుల కోరిక మేరకు మూసి కాలువపై బ్రిడ్జిని నిర్మిస్తామనితెలిపారు.అదేవిధంగా సిసి రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.కేతేపల్లి మండలంలో అత్యధికంగా పెన్షన్‌లు అందిస్తున్నామని,ఇందుకోసం 13కోట్ల రూపాయల ను ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఆసుపత్రులలో పేద ప్రజల కోసం అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇది ముఖ్య మంత్రి కెసిఆర్ వల్లనే సాధ్యమయ్యిందని పేర్కొన్నారు. దృష్టి లోపాన్ని నివారించి వెలుగు ప్రసాదించాలని కంటివెలుగు కార్యక్రమం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆర్‌డిఓ జయచంద్రారెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కల్పించవద్దు: ఆర్డీఓ

**(మొదటి పేజీ తరువాయి..)**

సోమవారం తన కార్యాలయంలో రెవిన్యూ, పంచాయతీరాజ్, పోలీస్, ఆర్టీసి తదితర శాఖల అధికారులు, ఆలయ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రాలైన వాడపల్లి, అడవిదేవులపల్లి, పట్టణంలోని శివాలయం తదితర దేవాలయాలకు భక్తులు పర్వదినాన్ని పురస్కరించుకొని అధికసంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆయాశాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు. ఈ సమావేశంలో ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపి బడుగుల

**కేతేపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో, కొత్త పేట గ్రామంలో రూ.15లక్షల వ్యయంతో కొండకింది గూడెం గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి సోమవారం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఎమెమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాలలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని, గ్రామానికి ఏ లోటు రాకుండా చూసుకుంటామని అన్నారు. చెరుకుపల్లి నుండి భీమారం వయా తుంగతుర్తి బిటి రోడ్డు మరమ్మత్తులకు 68.50లక్షలు మంజూరు అయ్యాయని టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమని, దేశంలో ఏరాష్ట్రంలో లేని పథకాలు మన రాష్ట్రంలో ఉన్నాయని డిల్లీ గడ్డపై గులాబి జెండా ఎగరం ఖాయం అన్నారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

**: మంత్రి జగదీష్‌రెడ్డి**

**బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆలయంలో ప్రతిష్టించిన విగ్రహాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు గద్దం బాల్‌రెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, తంతరపల్లి అంజయ్య, జాన సత్యనారాయణ, బాల బోయిన బాలప్రసాద్, బింగి శ్రీనివాస్, సోము రమేష్, నర్సిరెడ్డి తదితరులున్నారు.

# సర్కారు సూచనలు పట్టించుకోని బ్యాంకర్లు

**(మొదటి పేజీ తరువాయి..)**

తొలి విడత రూ.25వేల లోపు పంటల రుణాలు ఉన్న రైతుల ఖాతాల్లో సదరు నిధులు జమ చేస్తున్నట్లు ఆదేశాలు జారీ అయినా నెలలు గడిచిపోతున్నా నేటికి అనేక మంది రైతులకు రూ.25వేలలోపు ఉన్న రైతుల ఖాతాలో మాఫీ నిధులు జమకు నోచుకోని సంఘటనలు ఈ ప్రాంతంలో కోకొళ్ళలు ఉన్నాయి. మరో దఫా రూ.50వేల లోపు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రభుత్వం నుండి మరో దఫా బ్యాంకర్లకు ఆదేశాలు జారీ అయినా నేటికి సుమారుగా రూ.37వేల లోపు రుణాలు మాత్రమే మాఫీ అయినట్లు బ్యాంకర్ల నుండి సమాచారం తెలుస్తుంది. ఇదిలా ఉండగా వాస్తవంగా ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో డీసీసీబీ పరిధిలో సుమారుగా రూ.93,705 మంది రైతులకు రుణాలు మాఫీ సుమారు రూ.375 కోట్ల రుణమాఫీ కింద జమ కావాల్సి ఉంది. అలాగే వాణిజ్య బ్యాంకుల్లో మరో రూ.600ల కోట్ల వరకు కూడా రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ కావాల్సి ఉంది. ఇటీవల వాణిజ్య బ్యాంకులు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకు నోచుకోకపోవడంతో రైతులకు లీగల్ నోటీసులు పంపిస్తూ తీవ్రవేధింపులకు గురిచేస్తున్నారని రైతులు ఆవేదన వెలుబుచుతున్నారు. ఇటీవల రుణామాఫీ నిధులు విడుదల చేసిన ఏ రైతుకు ఎన్ని నిధులు జమ అయ్యాయో సదరు వివరాలు సైతం బాధిత రైతులకు బ్యాంకులు వెల్లడించిన వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు రైతు సంఘాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాత రుణాలు మాఫీ కాక, కొత్త రుణాలు పుట్టక బకాయి రుణాలు చెల్లించలేని రైతులను డిఫాల్టర్ల జాబితాలో బ్యాంకర్లు చేర్చుతుండడంతో రైతు కుటుంబాలకు మరే ఇతర రుణాలు తీసుకోకుండా సిబిల్స్‌కోర్ పడిపోతుంది. ఫలితంగా కనీసం మరే ఇతర బ్యాంకుల్లో ఎటువంటి రుణాలు పొందలేక వ్యవసాయ రైతాంగం ఉక్కిరిబిక్కిరి అవుతుంది. ఇటీవల నిర్వహించిన బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో రైతుల రుణాలను మాఫీ చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా వెల్లడించినా బ్యాంకర్ల నుండి మాత్రం అన్నదాతలకు రుణాలు చెల్లించాలనే వేదింపులు మాత్రం ఆగడం లేదు.

**-ఏకకాలంలో పంట రుణాలను మాఫీ**

**-మాజీ ఎంపీపీ ద్యాపా కృష్ణారెడ్డి**

ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా ఏకకాలంలో రుణమాఫీ నిధులను జమ చేయాలని మాజీ ఎంపీపీ ద్యాపా కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాలుగేండ్లు గడిచిపోతున్న రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమకు నోచుకోక అప్పుల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతున్న రైతులకు బ్యాంకర్ల నుండి లీగల్ నోటీసులు ఎదురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణాలను ఏకకాలంలో మాఫీ చేయకపోతే రైతు సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# ప్రజావాణి అర్జీలు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావుతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజలు సమస్యలను తెలుపుతూ ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, పంచాయితీ రాజ్, ఇతర శాఖలకు చెందిన దరఖాస్తులు ఉన్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి -సీ.ఐ నాగరాజు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండల పరిధిలని ఇరవెండి గ్రామంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తాళ్లూరి భారతదేవి జ్ఞాపకార్థంగా 9.02.2023వ తేదీ నుండి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ క్రమంలో సోమవారం ఇరవెండి గ్రామంలో సీ.ఐ నాగరాజు ఆట ఆడి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాగరాజు మాట్లాడుతూ .. క్రీడాలతో స్నేహ సంబంధాలు మెరుగుపడతాయని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు పి.సంతోష్, రమణారెడ్డి, అదేవిధంగా సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, బూర్గంపహాడ్ మండల సీనియర్ క్రీడాకారులు, మందా ప్రసాద్, క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా ఆలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. ధర్మకర్తలుగా 1. చినపంగు అశోక్, 2.వారం బసవయ్య, 3.పిండిగ రమణ, 4.గుంటి ప్రసాద్, 5.కాకునూరు సైదిరెడ్డి, 6.తోడేటి లింగయ్య, 7.దొబిపర్తి నర్సింహారావు, 8.పోలోజు సీతారామచారి, 9. బొగ్గవరపు గురుస్వామి, 10.బోగాల శివారెడ్డి, 11.చాగంరెడ్డి శ్రీనివాసరెడ్డి, 12.బత్తుల వీరబాబు, 13.బుస్సా సైదులురామారావు, 14.కందుల వీరారెడ్డి, 15.వజ్రా వెంకటరెడ్డి, 16.కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, 16మంది ధర్మ కర్తలకు



ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ధర్మ కర్తలంతా భక్తి శ్రద్ధ లతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవములు తిరునాళ్ళ జాతరను విజయవంతం చేయాలని,దేవాలయంను గొప్పగా అభి వృద్ధి చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో సర్పంచ్ పందిళ్ల పల్లి శంకరరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, విష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, రాధాకృష్ణ మూర్తిశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు జాతర కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్‌స్టేషన్ ఎదుట రైతుల ఆందోళన

దామరచర్ల ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కరెంటు కోతలను నిరసిస్తూ సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దామరచర్ల మండలకేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట రైతులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గాలంవెంకన్న యాదవ్ మాట్లాడుతూ వేళాపాళా లేకుండా విద్యుత్ సరఫరాలో కోతలు విధిస్తుండటంతో పొట్టదశలో ఉన్న వరిపొలాలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని అన్నారు. రైతులకు 24 గంటలు నిరంతర విద్యుత్ అందిస్తున్నామని అసెంబ్లీ సాక్షిగా గొప్పలు చెప్పుకునే కేసిఆర్ సక్రమంగా కరెంట్ అందించడంలో విఫలమయ్యారని ఆరోపించారు. తెలంగాణకు విద్యుత్ సరఫరా చేసే చత్తీస్‌గఢ్‌కు బకాయిలు చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని పేరుకు మాత్రం రైతు సంక్షేమ రాజ్యం అంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా



చేశారు. ఇప్పటికైనా సక్రమంగా 24గంటల కరెంట్ అందించని పక్షంలో రైతులతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏఈ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు చల్లా అంజిరెడ్డి, బంటు కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు ధనావత్ సిద్ధునాయక్, డా.సదానందం, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, చెన్నయ్య, శ్రీను, కోటిరెడ్డి, కిషన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సమావేశంలో ఎస్సీవర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చల్లగుండ్ల సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మాదిగ ఉద్యోగుల సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే ఎస్సీ, ఎబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెడతామని వాగ్దానం చేనేటికి 9 సంవత్సరాల 6నెలలు అయిందని, ఇచ్చిన మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. లేని ఎడల వచ్చే ఎన్నికలలో మాదిగ ఉద్యోగుల ఓట్లు అనే ఆయుధంతో దెబ్బతీయక తప్పదన్నారు. బిజెపి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణబిల్లును ప్రవేశపెట్టి మాదిగల ఆప్యాయతను చూరగొనాలని అన్నారు. ఈ సమావేశంలో మాదిగ ఉద్యోగుల రాష్ట్రజాయింట్ కార్యదర్శి



జానకిరాములు, రాష్ట్ర కోశాధికారి జాన్‌విల్సన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపట్ల కృష్ణ, ఉపాధ్యక్షులు బరపాటి ప్రభాకర్, చీకూరి రమేష్, రాష్ట్ర నాయకులు దున్న శ్యామ్, వట్టు గోపి, జిల్లా కమిటీ బాధ్యులు నెమ్మాది ఉపేందర్, పిడమర్తి సైదులు, పర్వతాలు, నాగారం మండలశాఖ అధ్యక్షులు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ప్రేమికుల దినోత్సవం

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అవును వాళ్లిద్దరు ఇష్టపడ్డారు.. ఒక్కటయ్యారు, ఆ ఇద్దరు శుభలేఖలు రాసుకున్నారు, వారిద్దరి జీవితం ఆనంద జీవితం, మనుషులంతా ఒక్కటే, మానవత్వమే మన కులం అన్నట్లుగా వాళ్లిద్దరి మనసులు కలిసాయి.వారిద్దరే ఆనంద్ గీత, వారిద్దరు ఒకే వీధిలో ఉండేవారు, వారి మధ్య కొంతకాలంగా స్నేహంఏర్పడి అదే ప్రేమగా మారి వారి కుటుంబ సభ్యులను ఒప్పించి పెద్దల సమక్షంలోపెళ్లి చేసుకొని ఒక్కటయ్యారు. వారిద్దరు ఉద్యోగాలు చేస్తూ ఒకరు ఉపాధ్యాయ వృత్తిలో, మరొకరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఏఎన్ఎంగా పని చేస్తూ ఆనందమయమైన జీవిత విధానం సాగిస్తున్నారు. వారే ఆనంద్ గీత. కుటుంబంలోను, సమాజంలోను మంచి ఆదర్శ దంపతులుగా ప్రశంసలు అందుకుంటున్నారు. నేటి ప్రేమికుల దినోత్సవం సందర్భంగా 22 వసంతాలు పూర్తి చేసుకొని 23వ వసంతంలోకి అడుగుపెడుతున్న వారే ఈ గీత ఆనంద్లు. వీరు పలువురికి ఆదర్శంగా ఉంటూ సుఖసంతోషంతో ఉండాలని అభినందనలు తెలుపుతూ హ్యాపీ వాలంటైన్స్‌డే శుభాకాంక్షలు ...

# మేళ్ళచెరువు జాతర గోడ పత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శానంపూడి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో సోమవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవముల తిరునాళ్ళ జాతర, ఉమ్మడి రాష్ట్రస్థాయి ఎద్దుల పందేలు, రైతు సంబరాలు కార్యక్రమాల గోడ పత్రికలను, కరపత్రాలను హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసన సభ్యులు శానంపూడి సైదిరెడ్డి ఆవిష్కరించారు.

# కంటి వెలుగు ప్రారంభించిన ఎంపిపి

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలోని జలాల్‌పురం గ్రామపంచాయితీ కార్యాలయంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి నెమరుగొముల స్నేహలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు, మందులు అందజేస్తున్నారని చెప్పారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.మల్లెల వందన, సిహెచ్‌వో బిచ్చునాయక్, సర్పంచ్ కొమ్ము వెంకన్న, క్యాంప్ డాక్టర్ సమతారాణి, సూపర్‌వైజర్ రామచంద్రు, లలిత, గ్రామపంచాయితీ కార్యదర్శి రాధిక, సరిత, రజిత, రజిని, ఎన్ఎంష్, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# బహుమతులను దాతలను సత్కరించిన ఎమ్మెల్యే సైదిరెడ్డి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయ ప్రాంగణంలో సోమవారం మహా శివరాత్రి తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో భాగంగా ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములలో గెలుపొందిన ఎద్దుల యజమానికి ట్రాక్టర్ బహుమతిని అందజేస్తున్న దాత పోశం నర్సిరెడ్డిని ఎమ్మెల్యే సైదిరెడ్డి అభినందించి సత్కరించారు. ట్రాక్టర్ తాళపు చేతులను దాతలు ఎమ్మెల్యేకు అందజేశారు.

# సిమెంట్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని రామాపురంలో సోమవారం సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన సిమెంట్ కార్మికుల మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సిమెంట్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు చట్టపరమైన కనీస వేతనాలు ఇవ్వాలని, వైద్య సౌకర్యాలను కల్పించాలని, కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సభలో వట్టెపు సైదులు, శూలం శ్రీను, నాగేశ్వరరావు, ప్రకాశ్, కాంతారావు, సీతారాంరెడ్డి, అజాముద్దీన్, లక్ష్మయ్య, సాయితోపాటు పెద్ద సంఖ్యలో సిమెంట్ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి పూర్ణకుంభ స్వాగతం

మేళ్ళచెరువు ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. తదుపరి పంచామృతాభిషేకములలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆశీర్వదించి సత్కరించారు.

## వాసిరెడ్డి సోమిరెడ్డి సంతాప సభ

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




ఎర్రజెండా చేతపట్టి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి వాసిరెడ్డి సోమిరెడ్డి అనిసిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. సోమవారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రా మంలో సిపిఐ మండల కార్యదర్శి రైతు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సోమిరెడ్డి సంతాపసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాసిరెడ్డి సోమిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించినా మొదటినుండి కార్మి కవర్గ ధృక్పధంతో కమ్యూనిస్ట్ పార్టీలో కొనసాగుతూ,మండలంలో రైతు సమస్యలపై, పేద ప్రజల సమ స్యల పరి ష్కారం కోసం పోరాడాలని తెలిపారు. వాసిరెడ్డి సోమిరెడ్డి మరణం అట్టడుగు వర్గాల ప్రజలకు, సిపిఐపార్టీకి తీరని నష్టం చేకూరిందనా న్నరు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గసభ్యులు ఎల్లంల యాదగిరి, కంబాల శ్రీను, మారగుండ్ల లక్ష్మయ్య, ప్రభాకర్, తిరుమలగిరి మాజీ ఎంపిపి కొత్తగట్టు మల్లయ్య, ఎండి.ఇక్బాల్, తణుకు అశోక్, శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు సోమప్ప జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం సోమప్ప దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 17నుండి 21వరకు జరిగే జాతర ఉత్స వాలను విజయవంతం కోసం ఈనెల 14న ఉదయం 11 గంటలకు తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వెంకారెడ్డి అద్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ వి.సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపా రు. ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పంచాయితీరాజ్, నీటిపారుదలశాఖ, ఎక్సైజ్‌శాఖ, విద్యుత్‌శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్‌శాఖల అధికారులు, బూర్గులతండా, సోమారం గ్రామసర్పంచ్‌లు, ఆలయ అ భివృద్ధి కమిటి, రెవిన్యూ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## పేదలకు ఇంటి స్థలాలు, ఇళ్లులు పంపిణీ చేయాలి

### సీపీఐ మండల కార్యదర్శి రణపంగ కృష్ణ

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలోని పేదలు ఇండ్ల స్థలాలు, ఇండ్లు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం గ్రామంలో జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దళితులకు మూడు ఎకరాల భూమి ఇవ్వాలని, గత ప్రభుత్వం ఇంటి స్థలాల కొరకు సర్వే నెంబర్ 53లో సుమారు 7 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పేదలకు పట్టాలిస్తే నేటి ప్రభుత్వం ఆ పట్టాలు రద్దు చేసి ఇంటి స్థలాలను లాక్కొని పేదల నోట్లో మట్టి కొట్టారని గత ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఈ ప్రభుత్వం లాక్కోడం విడ్డూరంగా ఉందన్నారు. ఇల్లులు లేక ఒకే ఇంట్లో ఇద్దరు, ముగ్గురు అన్నదమ్ములు ఉండి జీవిస్తూ ఉంటే భార్య, పిల్లలతో ఇల్లు సరిపోక తీవ్ర ఇబ్బందులకు గురవుతూన్నరు. దళితులకు మూడెకరాల భూమిని ఇవ్వాలని, దళిత బందుని అన్ని గ్రామాల్లో అమలు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రబుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అంకెలు తప్ప కొత్తగా ఒరిగిందేమి లేదన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సబ్యులు లక్కపాక ముత్తయ్య, బుల్లికొండ లింయ్య, లక్కపాక వెంకన్న, నెమ్మాది రాములు, లక్కపాక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అదానిపై హవాలా కేసు నమోదు చేయాలి

### - సిపిఐ డిమాండ్

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అదానిపై హవాలా కేసు నమోదు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యుడు ధూళిపాళ ధనుంజయనాయుడు డి మాండ్ చేశారు. సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నేరేడుచర్లలోని స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ముందు సిపిఐపార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభు త్వం అదానికి ప్రభుత్వ రంగ సంస్థలను కట్టబెడుతూ ప్రైవేట్‌పరం చేస్తున్నారని జాయింట్ పార్లమెంటరీ కమిటి వేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి నుండి రూ.80వేల కోట్లు, బ్యాంకాక్ బరోడానుండి రూ.5,300 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ నుండి రూ.7వేల కోట్లు, ఎస్‌బిఐ నుండి రూ.25వేల కోట్లుఇంకా అనేక బ్యా ంకుల నుండి అదాని కంపెనీలలో నరేంద్ర మోడీ ఆదేశాలతో పెట్టుబడులు పెట్టినట్లు బహిర్గతమవుతుందని ఆరోపి ంచారు. ఈ ధరా న్నలో మండల సిపిఐ కార్యదర్శి ఎల్లబోయిన సింహాద్రి, పట్ట ణ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్ యం, మహిళ సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, అంబటి భిక్షం , దైదుళ్ల శ్రీరాములు, అయిల నాగేశ్వరరావు, ఉపేందర్, నాగయ్య, వసంతరావు, ఎన్.సైదులు, బాలరాజు తదితరులు పాల్గొనా న్నరు.



## బిసిలకు బడ్జెట్ కేటాయింపుపై నిరసన

తిరుమలగిరి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసిలకు బడె జ్జట్ కేటాయింపుపై సోమవారం బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తనీ న్నరు రాంప్రభు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రూ.45లక్షల కోట్ల బడ్జెట్‌లో బిసిలకు2 శాతం నిధులు కేటాయించడం బిసిలను చిన్నచూపు చూడటమే అన్నారు. రా ష్ట్రప్రభుత వ్ం ప్రవేశపెట్టిన రూ.2లక్షల 90వేల 296 కోట్ల బడె జ్జట్‌లో బిసిలకు రూ.6వేల 229 కోట్లు అంటే 3శాతం నిధులు కేటాయించడం ఏమిట ని ప్రశ్నించారు. గత సంవత్స రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బిసిలకు రూ.5వేల 220 కోట్ల బడ్జెట్‌లో బిసిలకు, చేతి వృత్తులు, కులవృత్తులు చేసుకునే వారికి సంక్షేమశాఖ ద్వారా మాత్రం ఎవరికి రుణాలు మంజూరు కాలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీనవర్గాల పక్షపాతి అని చెప్పుకుంటూ ప్రభుత్వాలు పబ్బం గడుపుతూ బి సిలను మోసం చేసు ్తన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం బిసిలకు బడ్జెట్ కేటాయించి ఆర్థికంగా బిసిలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు అంబటి మహేష్, గణేష్, బ్రహ్మం, శ్రీనివాస్, సాయికృష్ణ, సతీష్, కాసాని శా ్యమ్, కిషన్, లింగయ ్య, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థలం కేటాయించి పక్కా భవనం నిర్మించాలి

### వరకాల అంజయ్య

పెన్‌పహాడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మాహత్మ జ్యోతిరావ్ పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల విద్యా నిలయం సింగారెడ్డిపాలెం పాఠశాలకు స్థలం కేటాయించి పక్క భవనం నిర్మించాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక మండల కన్వీనర్ వరకాల అంజయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామంలో అద్దె భవనంలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిరావుపూలే బాలికల గురుకుల విద్య నిలయంను మండల బాలల హక్కుల పరిరక్షణ వేదిక కమిటీ సబ్యులు పాఠశాలలోని మౌలిక వసతులను, మధ్యాహ్న బోజనం, విద్యార్థుల యొక్క విద్యను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో 8,9,10 తరగతుల విద్యార్థులు వంట ఏజెన్సీ వారు సాయంత్రం ఐదు గంటలకే వెళ్లిపోవడం మూలంగా విద్యార్థులే వంటను వడ్డించడం జరుగుతుందని దృష్టికి తీసుకువచ్చారు. పక్క భవనం లేకపోవడం వలన విద్యార్థులకు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీఎస్ మండల కమిటీ సబ్యులు నారాయణ రామచంద్రారెడ్డి, దాసరి మట్టయ్య, ఒగ్గు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### కడియం రామచంద్రయ్య

అర్వపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



బీజేపీ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జి కడియం రామచంద్రయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో ప్రజాగోష బీజేపీ భరోసా శక్తి కేంద్రం కార్నర్ మీటింగ్ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి వీరేందర్‌తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరవేసినందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని కోరారు. అనంతరం జాజిరెడ్డిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ కాపర్‌రవి, కో కన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లిపాక సాయిబాబా, మండల పార్టీ అద్యక్షులు పగల శంకర్, మండల ప్రధాన కార్యదర్శి పాక వీరేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గజవాహన సేవ

అర్వపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గజవాహన సేవ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లను గజవాహనం పై ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీ దావుల వీరప్రసాద్ యాదవ్, దేవాలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, సర్పంచ్ బైరబోయిన సునీత రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, కె. నరేష్, దేవాలయ జూనియర్ అసిస్టెంట్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, వంశపారపర్య అర్చకులు విఖనసాచార్యులు, రాంబాబుఅయ్యంగార్, ఆనంద్ దీక్షితులు, పవన్ భక్తులు పాల్గొన్నారు.



## శ్రీమల్లన్న బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ప్రభుత్వ విఫ్

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో జరుగుతున్న శ్రీమల్లన్న బ్రహ్మోత్సవాలలో ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పిఏసీస్ చైర్మన్ సింగరేణి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కోండ్ర ముత్యాల, సర్పంచ్‌లు వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, షగర్ల పరమేష్‌యాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయియాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శివస్వాముల మహా పడిపూజ

*భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :*



భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని శ్రీమహామ్మాయి దేవాలయంలో వనం నరసింహా గురుస్వామి ఆధ్వర్యంలో శివస్వాములు శివ దీక్ష, మహా పడిపూజ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, ఏకాదశ రుద్రాభిషేకం, సహస్త్ర పుష్పార్చన, బిల్వార్చన మహా అన్నదాన కార్యక్రమం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బూతుక లింగస్వామి, కౌన్సిలర్‌లు సామల మల్లారెడ్డి, గూండు మధు, కుడికాల అఖిల బలరాం, శివస్వాములు, గుర్రం కాశీనాథ్, పాశం పద్మారెడ్డి, పాటి శ్రీనివాస్‌రెడ్డి, జిలకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బత్తిని ఉపేందర్, మచ్చా శ్యాం, రాసూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం చేసిన మాజీ సర్పంచ్ వస్తాద్

*మోత్కూరు, ప్రభాతవార్త :*



మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన పురుగుల లింగయ్య భార్య ఇటీవల మరణించింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ సర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కడమంచి వస్తాద్ లింగయ్య కుటుంబాన్ని సోమవారం పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సోమిరెడ్డి, బి.అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

*వలిగొండ, ప్రభాతవార్త :*

మండలంలోని ఎం తుర్కపల్లిలో ఆదివారం అనారోగ్యంతో మృతిచెందిన రాజుల సత్తమ్మ కుటుంబాన్ని స్థానిక సంజయ్‌వీరారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ అధినేత తుమ్మల యుగంధర్‌రెడ్డి సోమవారం మృతురలి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుసం పాండరి, నోముల నరేందర్, పలుసం మత్స్యగిరి, మర్రి సత్యనారాయణ, నోముల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# అందత్వ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం

*హుజూర్‌నగర్‌రూరల్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిదిగా జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, సర్పంచ్ షేక్ సలీమారంజాన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రతి కుటుంబానికి కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు.



హుజూర్‌నగర్ నియోజకవర్గంలో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ప్రతి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారని తెలిపారు. మండలంలో ఇప్పటికే అమరవరం, అంజలిపురం గ్రామాలలో కంటి వెలుగు ద్వారా వందలాది మందికి కళ్లద్దాలు అందించడం జరిగిందని తెలిపారు. సోమవారం బూరుగడ్డ గ్రామంలో నిర్వహించిన కంటి వెలుగు ద్వారా ప్రతి ఒక్కరు పరీక్షలు చేయించుకొని ఏమైనా దృష్టి లోపాలు ఉంటే నిర్ధారించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదమ్మ, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గువ్వల వీరయ్య, వార్డు సభ్యులు అలీ, నాగలింగం, నాగమ్మ, చినసైదులు, వెంకన్న, సైదులు,సాంబశివ రావు, పంచాయితి కార్యదర్శి ఉపేందర్, బిఆర్ఎస్ నాయకులు కాసాని గోపాల్, యరగాని వెంకన్న, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలి

*హుజూర్‌నగర్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

జాతీయ సంపదను కొందరు కార్పోరేట్ సంపన్నులు దొంగల్లా దోచుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. అదాని సంపద బయటపడేసరికి జాతీయత పేరు చెప్పి కేంద్రం కొత్త నాటకానికి తెర లేపిందన్నారు. అసలు ప్రైవేట్ సంస్థలు ప్రభుత్వరంగ సంస్థలలో ఎందుకు పెట్టుబడులు పెట్టాలి అని ప్రశ్నించారు. జాతీయత ముసుగులో జాతి సంపదను కార్పోరేట్లకు దారాదత్తం చేయడాన్ని తప్పు పట్టారు. అదానిపై సమగ్ర విచారణ జరిపి ఆర్థిక నేరాలకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు పాలకూరి బాబు, జాతీయ మహిళ సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లీశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సీనియర్




నాయకులు కెవిఎన్.మూర్తి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, కొప్పోజు సూర్యనారాయణ, యల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, జక్కుల రమేష్, సుందరి పద్మ, జడ వెంకన్న, సైదులు, చక్రాల స్టాలిన్, కుడితొట్టి స్వామి, కొట్టు మోహన్‌రావు, లక్ష్మయ్య, గోపి పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. సోమవారం పట్టణ పరిధిలోని గోవిందపురం 8వ వార్డులో కౌన్సిలర్ సౌజన్య ధనుంజయ్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డులో నాలుగు రోజులపాటు నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు శంభయ్య, ములకలపల్లి రాంగోపి, అమరబోయిన గంగరాజు, మెడికల్ ఆఫీసర్ జైసుష్మ, కంటి డాక్టర్ మల్లిక, డిఈవో శివకృష్ణ, ఏఎన్ఎం హైమావతి, సివో సాయి, కృష్ణ, శాంతి, శ్రీదేవి, మాలతి, సీత,నాగేంద్ర, ఇందిర, రాజు, లక్ష్మీనర్సు, బండి భాస్కర్, శ్రీనివాస్, దీవెనకుమార్,వేణు తదితరులున్నారు.

## దేవాలయాల నిర్మాణాలను పరిశీలించిన ఎమ్మెల్యే శానంపూడి

*మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలను సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఒకేచోట నిర్మితమవుతున్న శ్రీసీతారామాంజనేయ, విఘ్నేశ్వర, శివాలయం, అమ్మవారి దేవాలయాలు వాటి నిర్మాణం ఎలా జరుగుతుంది, స్తపతి, శిల్పాచార్యులను ఆలయ నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసు కున్నారు. అంతరాలయం, గర్భాలయం ఏవిధంగా నిర్మాణం జరుగుతుంది త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల మండపం కూడా ఏర్పాటు చేయాలని వారికి సూచించారు. ఆయన వెంట గుండా బ్రహ్మారెడ్డి, కడెం వెంకటరెడ్డి, ధరావత్ నవీన్‌నాయక్, భరత్‌నాయక్, పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు ఉన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని ధర్నా

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి

మోతె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలపరిధిలోని మామిళ్లగూడెం సబ్ స్టేషన్ ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా అప్రకటిత విద్యుత్ కోతల వల్ల పొట్ట దశలో ఉన్న వరి పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఉన్న జిల్లాలో కూడా కరెంట్ కోతలు తప్పడం లేదని, కొన్ని వేల ఎకరాల్లో పంట పొలాలు ఎండిపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి



ఏర్పడిందన్నారు. నాణ్యమైన కరెంట్ ఇవ్వాలని, కరెంట్ కోతలు ఎత్తివేయకపోతే ఉత్తమ్ పద్మావతి ఆధ్వర్యంలో పెద్దఎత్తున దర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం విద్యుత్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసుదన్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గౌనిగోపాల్, మోతె మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, సర్పంచ్‌లు నాగునాయక్, వెంకటేశ్వర్‌రావు, ఆంధ్రరెడ్డి, తిరుపతి నాయక్, ఉపసర్పంచ్ రెడ్డిమళ్ల సత్యం, చెవుగోని రాము, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెలుగు వీరన్న, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంగరబోయిన బాలకృష్ణ, రామాచారి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు అర్వపల్లి గణేష్, ఆయా గ్రామశాఖ అధ్యక్షులు కృష్ణారెడ్డి, శ్యాం సుందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వీరస్వామి, వెంకన్న, వంశీ, శ్రీనివాస్, వీరనాయక్, నాగమల్లు, రామల్లు, మాజీ సర్పంచ్ సీత శ్రీను, మాజీ ఎంపీటీసీ చెవుగోని శ్రీను, వీరారెడ్డి, మల్లారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉపేందర్, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తగిలి లైన్‌మెన్ మృతి

ఆలేరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:





ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై ఎం. సోమయ్య(55) అనే లైన్మెన్ మృతి చెందిన ఘటన ఆలేరు మండలంలోని గొలనుకొండ గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఎర్ర గోపయ్య అనే వ్యవసాయ బావి దగ్గర సాయంత్రం ట్రాన్స్‌ఫార్మర్ మరమత్తులు చేస్తుండగా సరఫరా కావడంతో విద్యుతాఘాతానికి గురై సోమయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాన్స్‌ఫార్మర్ ఫీజ్ పోవడంతో దానికి బదులు రాంగ్ ఎల్బీ అగ్రికల్చర్ సప్లై అయ్యే ఫీడర్ తీసుకోవడంతో మృతి చెందారు. మృతునికి బార్య ఇద్దరు ఆడపిల్లలు, కొడుకు ఉన్నారు. మృతునిది గుండాల మండలం మాసంపల్లి గ్రామానికి చెందిన సోమయ్య కుటుంబ సభ్యులతో హైదరాబాద్‌లో ఉంటున్నారు. గుండాల మండలంలో లైన్మెన్‌గా పని చేస్తుండగా 3 నెలల క్రితమే ఆలేరు మండలానికి టాన్స్ఫర్ అయ్యారని తెలిసింది. సరైన అవగాహన లేకపోవడంతోనే సెమయ్య మృతి చెందారని అధికారులు తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

## హత్య చేసి చంపారంటూ కుటుంబ సభ్యులు, బంధువుల ధర్నా

దేవరకొండ, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: అనుమానస్పద స్థితిలో రైతు మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా డిండి మండలం జేత్య తండా గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు రమావత్ గన్యా(70) తమ గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న పొలం వద్దనే గుడిసె వేసుకొని ఒంటరిగా 20 సంవత్సరాల నుండి అక్కడే వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. సోమవారం ఉదయం చుట్టూ పక్కల రైతులు వెళ్లి చూడగా గన్యా నాయక్ నిర్జీవంగా పడి ఉండడాన్ని గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు వచ్చి చూడగా అప్పటికే గన్యా నాయక్ మృతి చెందినట్లు గుర్తించారు. భూ వివాదాలు జరుగుతున్నందున హత్య చేసి చంపారని బంధువులు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో న్యాయం చేయాలని దేవరకొండ పట్టణంలోని మీనాక్షి సెంటర్ వద్ద కుటుంబ సభ్యులు,







బందువులు మృతదేహంతో ఆదివారం 2 గంటలపాటు రాస్తారోకో చేపట్టారు. ఆందోలన వద్దకు చేరుకున్నారు. పోలీసులు విరమించాలని ఆదేశించడంతో తమకు న్యాయం చేయాల్సిందేనని ఆందోళనకారులు పట్టుపట్టారు. ఈ క్రమంలో కొంత ఉద్రిక్త పరిస్థితి తలెత్తింది. దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం జరిపింది న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు. మృతుని కుమారులు రమావత్ రాములు, దసురు పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

ఆలేరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ గౌడ సంఘం అధ్యక్షులు మొరిగాడి కాటమయ్యగౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర నాయకులు సుధాగాని హరి శంకర్‌గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుబూతి తెలియజేస్తూ 5000 రూపాయల హార్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కన్వీనర్ చిరిగె శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు బడుగు జహంగీర్, జిల్లా కార్యదర్శి సముద్రాల కల్పన, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి పులిపలుపుల మహేష్‌గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు యెలగందుల రమేష్, కల్లెం రాజు, ఆలేరు పట్టణ యస్‌సీ మోర్చా అధ్యక్షులు హస్తం ఆంజనేయులు, ఆలేరు పట్టణ బూత్ అధ్యక్షులు శ్రీరామోజు హరికృష్ణ, ఎగ్గిడి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

# ముద్ద చర్మవ్యాధి రాకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పశువులకు ముద్ద చర్మవ్యాధి రాకుండా రైతులు జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి అన్నారు. సోమవారం ప్రాంతీయ పశువైద్యశాలలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. పశువులకు ముద్ద చర్మవ్యాధి లక్షణాలు కనిపిస్తే వైద్యశాలలో ఉచితంగా చికిత్స చేయించుకోవాలన్నారు. అనంతరంమండల పశు వైద్యాధికారి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైద్యశిబిరం ఏర్పాటుకు మున్సిపల్ చైర్‌పర్సన్ రూ.50వేలవిరాళం అందజేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కెఎల్ఎన్.రెడ్డి, పశువైద్యాధికారులు రూప్‌కుమార్, మమత పాల్గొన్నారు.

# రైతులకు 24 గంటల కరెంట్‌ను సరఫరా చేయాలని ధర్నా

మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలని ఆ పార్టీ నాయకులు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యుడు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి బాలునాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు 24 గంటలు నాణ్యమైన కరెంటును అందజేస్తామని చెప్పి రోజుకు 3 గంటలు కూడా విద్యుత్ సరఫరా చేయడం లేదని దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని, విద్యుత్ కోతలు లేకుండా 24 గంటలు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పొదిల సైదులు, కోటయ్య, రాము,శివనాయక్, ఆర్యనాయక్ పాల్గొన్నారు.



# సీసీ రోడ్డు నిర్మాణంతో నాణ్యతతో పాటు ర్యాంపులను నిర్మించాలి

నూతనకల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నిర్మాణం చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సీపీఐ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్ ఆర్అండ్‌బి జిల్లా ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దంతాలపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి మాట్లాడారు. సీసీ రోడ్డు నిర్మాణం అనంతరం రోడ్డుకు ఇరువక్కల మెత్తటి మొరం పోయాల్సి ఉండగా గుండ్లు, పెద్దపెద్ద బండ రాల్లు పోసారని వీటితో వాహనదారులకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. సంబంధిత అధికారులు స్పందించి రాళ్లను తీసి మట్టిని పొయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గంట నాగయ్య, బొడ్డు శంకర్, కునుకుంట్ల సైదులు, పోలేబోయిన కిరణ్, పెద్దింటి రంగారెడ్డి, దేశోజు మధు, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గద్దం శ్యాం, మున్నా అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మిర్చిని తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

మోతె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త: రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఆరబెట్టిన మిర్చిని గుర్తుతెలియని వ్యక్తులు తగలబెట్టిన సంఘటన మండల పరిధిలోని హుస్సేనబాద్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. బాధితుడు ఆరె పుల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తన వ్యవసాయ భూమిలో రెండు ఎకరాలలో పండించిన సుమారు 25 క్వింటాల మిర్చిని ఆరబోసి ఇంటికి వెళ్లడంతో, అర్ధరాత్రి సమయంలో తిరిగి వ్యవసాయ భూమి వద్దకు రాగా మిర్చి పూర్తిగా కాలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారుగా 6 లక్షల రూపాయల నష్టం చేకూరిందని బోరున విలపించాడు. అప్పలపాలై కుటుంబం రోడ్డు మీద పడుతుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కన్నీరు పెట్టుకున్నారు. బాదితుని పిర్యాదు మేరకు స్థానిక ఎస్ఐ నాగభూషణరావు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## హాత్ సే హాత్ జోడో అభిమాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

*నూతనకల్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో హాత్ సే హాత్ జోడో అబియాన్, గడగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. సోమవారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెటుటున్న ప్రజా వ్యతిరేక విధానాలును ప్రజల్లోకి తీసుకువెల్లి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలను ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి విద్యాసాగర్‌రావు, అలుగునూరు గ్రామశాఖ అద్యక్షులు బంటు క్రాంతి, ఉపాధ్యక్షులు బంటు బద్రి, బంటు శ్రీను, ఇటి కాల కుశలవ ఆకుల రమేష్, ఇటికాల సైదులు, పోడేటి శ్రీకాంత్, ఉడుగుల వెంకన్న, గుండగాని విజయ్, వెలిశాల రవి, ఉప్పుల గంగయ్య, ఆకుల శ్రీను, బిగ్‌బాస్, బంటు బన్నీ, ఆలేటి మనోజ్ తదితరులు పాల్గొన్నారు

## వాటర్ క్యాన్ల పంపిణీ

*ఆలేరు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



ఆలేరు మండల కేంద్రంలో పటేల్ గూడెం గ్రామంలో బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో ఇటీవల వాటర్ ప్లాంట్ ప్రారంభించగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సహకారంతో సోమవారం గడపగడపకు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పుల్గం పద్మ యాదిరెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మీఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బంద్రు జహంగీర్, మండల అద్యక్షులు సుంకరి విక్రమ్, గ్యార రమేష్, నల్ల సంపత్ గ్యార మధు, స్వామి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

*మోతె, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని ఉర్లుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వ హించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధించారు. ఉపాధ్యాయ విద్యార్థులకు బీఆర్ఎస్ వి. కోదాడ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొండ సతీష్, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిక్షం, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజాపేటలో శతకోటి శ్రీరామానామార్చన

*రాజాపేట, ప్రభాతవార్త :*



రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సోమవారం శతకోటి రామనామార్చన కార్యక్రమాన్ని నిర్వ హించారు. మర్కుకు శ్రీభావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ నంగునూరు రాజు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రసాద దాత మేడిశెట్టి సత్యనారాయణ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, మహిళలు, పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసాద దాత మేడిశెట్టి సత్యనారాయణకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ వార్షికోత్సవం వేడుకలు

### -వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద గుప్తా

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త :*





యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు 27వ అన్నపూర్ణసత్రం వార్షికోత్సవాలను డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా అంగరంగవైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, రాష్ట్ర బీజేపీ నాయకులు సుదగాని హరిశంకర్‌గౌడ్, జనగామ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పోకల జామున లింగయ్య, మొరంశెట్టి నాగమణి, శ్రీనివాస్ పాల్గొని రేణుకా ఎల్లమ్మ కళ్యాణం, శివపార్వతి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ .. కాచారం గ్రామంలో అరణ్యవనంలో గత 25 సంవత్సరాలు పైగా శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయం అత్యంత పవిత్రమైందని వారన్నారు. ఆలయ అర్చక స్వామి డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఇటీవల భక్తి రత్న అవార్డు, డాక్టరేట్ పట్టా స్వీకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు. అంజయ్య స్వామి ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను భక్తి మార్గం వైపు మళ్ళే విధంగా విశేష కృషి చేస్తూ ప్రతి మంగళవారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం చేస్తూ ఆధ్యాత్మిక దార్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివభక్తులు బచ్చు గణేష్, జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు బొట్టిపర్తి బాలరాజుగౌడ్, గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, రాజాపేట, ఆలేరు యాదాద్రి సిద్దిపేట ఆర్యవైశ్య సంఘం నాయకులు రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ పాల్గొన్నారు.

## బీసీల బడ్జెట్ పెంచాలని కలెక్టర్‌కు వినతి

*రాజాపేట, ప్రభాతవార్త :*



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో బీసీల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని బీసీ జనాభా ప్రకారం బీసీలకు బడ్జెట్ కేటాయింపులు జరపాలని డిమాండ్ చేస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ నేతృత్వంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ జూత జూకంటి ప్రవీణ్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ .. దేశ జనాభాలో సగభాగమున్న బీజీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా దేశ వ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీల కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్‌లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బీసీల సంక్షేమ నిష్కరించే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు పేరపు రాములు, ఎరుకల వెంకటేష్‌గౌడ్, సాయిని యాదగిరి, బోయిన ఝాన్సీ, సాంబేష్, యాదగిరి, సత్యమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :*

ఆత్మకూరు (ఎం) మండలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను సోమవారం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బీసు చందర్‌గౌడ్, ఎంపీటీసీ యాస కవితా ఇంద్రారెడ్డి చేతులమీదుగా లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్ళి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రమాదవశాత్తు గాయపడిన, అనారోగ్యంతో వైద్య సేవల కోసం అందుబాటులో ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలకు చికిత్స కోసం వెళ్ళి అప్పుల బాధలు పడకూడదనే ఉద్ధేశ్యంతో ఆయా హస్పిటల్ వైద్యఖర్చుల నిమిత్తం బడుగు, బలహీన వర్గాల ఆరోగ్య సంక్షేమం కోసం సీఎం కేసిఆర్ ఇచ్చిన సహాయ నిధి పథకం దేశ జనాధరణను పొందిందని, అందుకే కేసిఆర్ దేశ రాజకీయాలను శాసించే స్థాయికి ఎదరగడం గర్వకారణమని అన్నారు. ప్రజలందరి ఆశీస్సులు ఉంటే కేసిఆర్ భవిష్యత్తులో ప్రధాని అవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా డైరెక్టర్ కోరే భిక్షపతి, మండల ప్రధాన కార్యదర్శి బూడిద శేఖర్‌గౌడ్, మండల మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్‌రెడ్డి, యువజన అద్యక్షుడు ప్రతికంఠం శంతన్‌రాజు, మండల ఉపాధ్యక్షులు గోడేటి శ్రీను, గ్రామరైతు కో.ఆర్డినేటర్ నాతి స్వామి, మండల నాయకులు మాద సత్తయ్య, మజ్జిగ రాంబాబు, పాశం శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడాకారులకు అండగా ఇటికాల చిరంజీవి

*అడ్డగూడూరు, ప్రభాతవార్త :*



అడ్డగూడూరు మండల పరిధిలోని రాపాక(డీ) గ్రామంలో 2016 -2017 ఎస్ఎస్‌సీ బ్యాచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ కబడ్డి క్రీడోత్సవాలకు టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఇటికాల చిరంజీవి సౌజన్యంతో ద్వితీయ బహుమతి గెలుపొందిన జీపీ రేపాక క్రీడాకారులకు రూ.10,016 షీల్డ్‌ను గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షులు చిప్పలపల్లి పరుశురాములు అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాటాల్డఉతూ .. డీ.రేపాక గ్రామానికి ఎలాంటి ఆపద ఉన్న ఎల్లవేళలా ప్రతి నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రీడోత్సవాలుక అడగగానే కాదనకుండా సహాయ సహకారాలు అందజేస్తున్నందుకు ఎస్ఎస్‌సీ బ్యాక్ తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీటీడీలు చెరుకు వెంకన్న, ముక్కామల శ్రీశైలం, కన్న మధు, మొల్కాపూర్ వీరన్న, నిర్వహకులు మొల్కాపురి ప్రశాంత్, చిప్పలపల్లి నవీన్, సూరారం జానిబాష, గణేష్ తరుణ్, నవీన్, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోడు భూములకు పట్టాలు పంపిణీ

నల్లగొండ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త




ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెలలో అర్హులైన వారికి పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసి ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణా రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాయలంలో తన చేంబర్‌లో పోడు భూముల పై అటవీ, రెవెన్యూ, గిరిజన సంక్షేమ శాఖల ఆధికారులచే జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదరశకాల మేరకు అర్హులైన వారికి పోడు భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.అటవీ సంపదను కాపాడాల్సిన బాధ్యతను గుర్తెరిగి అధికారులు ఇకపైన అటవీ భూములు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఓ రాంబాబు, మిర్యాలగూడ ఆర్‌డిఓ చెన్నయ్య, జిల్లా గిరిజన అభివద్ధి అధికారి రాజ్ కుమార్, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ఇటీవలి ఆత్మహత్య చేసుకుని మరణించిన నార్కట్పల్లి మండలం కొండపాకగూడెం గ్రామానికి చెందిన శశికుమార్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ నియోజకవర్గ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం సోమవారం శశికుమార చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చుతూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఆయన వెంట నాయకులు గాయం శ్యాంసుందర్ రెడ్డి, పుల్లెంల అచ్చాలు, వేముల నర్సింహ్మా, నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి

### కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శ

**-ఎమ్మెల్యే శానంపూడి**

మఠంపల్లి ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఇటీవల హైద్రాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మండల కేంద్రానికి ఈదర రోహిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులరి ్పంచారు. కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకొని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మఠంపల్లికి చెందిన బొగ్గవరపు బోసుబాబుకు ప్రమాదవశాత్తు కాలుకు గాయమై ఆస్పత్రిలో చికిత్స పొంది రావడంతో ఆయనను ఎమ్మెల్యే పరామర్శించారు. ఆయన వెంట మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఆపార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, నవీన్‌నాయక్, సుధాకర్‌రెడ్డి, రాంచంద్రయ్య, ఆరోగ్యరెడ్డి, సురేష్, బాలకృష్ణ, భరత్‌నాయక్ తదితరులున్నారు.

## నియామక పత్రాల అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

ఉద్దీపన ఫౌండేషన్ చైర్మన్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన జాబ్ మేళాలో మండలంలోని ఎక.పి.లింగోటం గ్రామానికి చెందిన నల్లమల్ల శంకర్, మేకల ప్రదీప్, గోలుసుల పవన్, మంగదుడ్ల పవన్, అంతటి భాను, వినయ్‌లు ఉద్యోగాలకు ఎంపిక కాగా వారికి నియామక పత్రాలను మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అందజేశారు.తమకు నియామక పత్రాలనున అందిచిన ఉద్దీపన చైర్మన్‌కు వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

# శక్తి కేంద్రం బిజెపి కార్నర్ సమావేశం

చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోరి వెంకటేశ్వర నగర్ మాల్ పట్టణంలో శక్తి కేంద్రం ఇంచార్జ్ సందుపట్ల రాజేష్ సాగర్ ,కాసోజు బ్రహ్మచారి అధ్యక్షతన సోమవారం ప్రజాగోస-బిజెపి భరోసా శక్తి కేంద్రం బిజెపి కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ హాజరై మాట్లాడుతూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలను నరేంద్ర మోడి గ్రామగ్రామాన అమలు చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టి ఇచ్చిన హామీలు ధళిత ముఖ్యమంత్రి , ధళితులకు ,గిరిజనులకు మూడెకరాల భూపంపిణి,నిరుద్యోగ భృతి హామిలు అమలు చేయకుండా బిఆర్ఎస్ పార్టీ పేరుతో ప్రజలను మళ్లీ మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఆలోచించి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా 141వేల శక్తి కేంద్రాల ఏర్పాటు చేసి బూత్ స్థాయిలో కార్నర్ మీటింగ్‌లను ఏర్పాటుచేసి కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విదంగా అవగాహన కల్పించాలన్నారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతూ ఉండటం, మరోవైపు బిఆర్ఎస్ అధినేత తెలంగాణ సిఎం ముందస్తు ఎన్నికలకు వెళ్లే ఆలోచనతతో ఉండటంతో కేంద్ర అధికార పార్టీ బిజెపి అలర్ట్ అయ్యింది.తెలంగాణలో బిజెపి జెండా ఎగురవవేసేందుకు అవసరమైన వ్యూహాలను సిద్దం చేసుకుంటూ నేరుగా ప్రజలకు దగ్గర అయ్యేందుకు , టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసికువెళ్లేందుకు ప్రజా గోస-బిజెపి భరోసా పేరుతో వీధి సమావేశాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. కెసిఆర్ కుటుంబ పాలనతో ప్రజలు విసిగి పోతున్నారని బిజెపి అధికారంలోకి వస్తే తెలంగాణ ఏవిదంగా అభివృద్ధి చేస్తామనే విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమానికి రూపకల్పన చేసిందన్నారు. ఈ సమావేశాలు ఈ నెల 25వ తేదీవరకు నిర్వహించనున్నట్లు బండారు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యకమంలో నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, దేవరకొండ ఇంచార్జ్ కళ్యాణ్ నాయక్, అసెంబ్లీ కన్వీనర్ ఏటి.కృష్ణ, చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్,ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్,ఏరపుల యాదగిరి, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తీదేడు సర్పంచ్‌పై బిఆర్ఎస్ నాయకుడి దాడి

**...గ్రామంలో పారిశుధ్య పనులు చేయిస్తుండగా ఘర్షణ**

**గ్రామాభివృద్ధిని అడ్డుకుంటున్నారని సర్పంచ్ ఆవేధన**

**..... దాడిచేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలి**

**...... సర్పంచ్ జితేందర్‌రెడ్డి**

చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:



చింతపల్లి మండలంలోని తీదేడు బిఆర్ఎస్ పార్టీ నాయకుడు తనపై దాడి చేసినట్లు తీదేడు గ్రామ సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం గ్రామంలో పశువుల పేడతో ఓ లారీ వెళుతుండగా లారీ వెనుకడోర్ కొండి ఊడిపోవడంతో పేడ రోడ్డుపై పడిపోయింది.వాహనదారులకు ఇబ్బందికరంగా మారడంతో కొంత మంది గ్రామస్తులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి సమస్యను పరిష్కరిస్తున్న క్రమంలో బిఆర్ఎస్ నాయకుడు మద్రు సురేందర్‌రావు అడ్డుతగిలి పారిశుధ్యపనులు చేయించ డానికి నువెవరంటూ తనపై దాడికి పాల్పడ్డాడని సర్పంచ్ పేర్కొన్నారు. తనపై దాడి చేయడంతో చొక్కా చినిగిందని,అంతేకాకుండా దుర్భాషలాడాడని సర్పంచ్ తెలిపారు. గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుంటే పనులను అడ్డుకుంటున్నారని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. తనపై దాడి చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు విజ్ఞప్తి చేశారు. కాగా సర్పంచ్‌పై జరిగిన దాడిని గ్రామ ఉప సర్పంచ్‌తోపాటు వార్డు సభ్యులు తీవ్రంగా ఖండించారు.

## పదవతరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**.....పిఆర్‌ఆర్ ఫౌండేషన్**

చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:




చింతపల్లి మండలం మాల్ పట్టణంలోని వీటినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను పిఆర్‌ఆర్ ఫౌండేషన్‌ఆధ్వర్యంలో సోమవారం అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోడుకొండ్ల గ్రామ సర్పంచ్ శ్రీదేవిశ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పిఆర్‌ఆర్ ఫౌండేషన్ వారు విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి వారికి మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు. పిఆర్‌ఆర్ ఫౌండర్ చేల్లం పాండురంగారావు గాయకునిగా, సమాజసేవాకార్యక్రమాలు చేయడం సంతోషకరమని,విద్యాభివృద్ధికి మెటీరియల్ అందిండం మంచి ఆలోచన అని అన్నారు. విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని సత్ఫలితాలు సాధించాలని అన్నారు.గురువులకు, ఫౌండేషన్‌కు, గ్రామానికి మంచి పేరుతేవాలని,ఉన్నత స్థానంలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భవాని పవన్ కుమార్, ఎస్ఎంసి చైర్మన్ జంగయ్య, మాస బాస్కర్, కొండూరు శ్రీను,వార్డు మెంబర్ రఫియా ఖలీల్, దయాకర్, గండికోట రాజేష్,వైద్యుల ప్రవీణ్, మంజునాథ్, పాఠశాల ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, అన్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**.......సర్పంచ్ శ్రీదేవి శ్రీనివాస్**

చింతపల్లి,13ఫిబ్రవరి,ప్రభాతవార్త:

కంటివెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గోడుకొండ్ల సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం గోడుకొండ్ల గ్రామ పంచాయితీలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిభిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడుతూ శరీర భాగాలలో కళ్లు అతిముఖ్యమైనవని వాటిని చాలా జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు శిభిరాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18సంవత్సరాలు పైబడినవారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్లజోళ్లు,మందులు అందజేస్తారని తెలిపారు. మాల్ పట్టణంలో 21రోజులుక్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని,కంటి పరీక్షలకు వచ్చేవారికి ఇంటింటికి వచ్చి ఆశావర్కర్లు ఆహ్వాన పత్రిక అందజేస్తారని,ఆహ్వాన పత్రికలు అందినవారు వారు చెప్పిన సమయాన్ని వచ్చి వైద్య సిబ్బందికి సహకరించి కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు.వారి వెంట చింతపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్, వార్డు మెంబర్స్,క్యాంప్ మెడికల్ ఆఫీసర్ శుభశ్రీ,ఆప్తొమెజిస్ట్ రజిత, సూపర్వైజర్ విజయ, యాదయ్య, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరికలు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సీఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిలుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులకు నిరంతరం కరెంట్ అందించిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దేనన్నారు. రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండా సైదయ్య, జడ్పీ కోఆప్షన్ సభ్యులు జానిమియా, మాజీ జడ్పీటీసి భట్టు శివాజినాయక్, జనార్ధన , తుమ్మలపల్లి భాస్కర్, యాదగిరి,



తమ్మనబోయిన శ్రీనివాస్, వీరభద్రయ్య, దేశబోయిన సైదులు, బాలయ్య, చంద్రయ్య, నర్సింహరావు, హుస్సేన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అప్రకటిత కరెంట్ కోతలను నివారించాలి

*కోదాడ టౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

అప్రకటిత కరెంట్ కోతలను నివారించాలని, రైతులకు 24 గంటలు కరెంట్ వ్యవసాయానికి అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కోదాడ సబ్ డివిజన్ ఏడీఈ మెండు వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కరెంట్ కోతలను నివారించాలని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచితంగా 24 గంటల కరెంట్ ఇస్తానని చెప్పి నేటికీ ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయిందన్నారు. జిల్లా వ్యాప్తంగా కొంత కాలంగా వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇష్టానుసారంగా విద్యుత్ కోత నివారించడం మూలంగా లక్షలాది ఎకరాల వరి పంట తీవ్రంగా దెబ్బతింటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా యాసంగి వరి నాట్లు విస్తారంగా వేశారని కరెంట్ కోతల వలన వరి పంట తీవ్రంగా దెబ్బతింటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్



అందజేయాలని, పండిపోతున్న వరి పంట పొలాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతులను ఏకం చేసి ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాలు, జుట్టుకొండ బసవయ్య, దేవరం వెంకటరెడ్డి, సూర్యనారాయణ, ఏనుగుల వీరాంజనేయులు, షేక్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి ఇంటి వెలుగుకు శ్రీకారమే కంటి వెలుగు

*కోదాడ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం ఎంపిపి చింతా కవితారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సబ్బండ వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా బడుగు బలహీనవర్గాలకు అండగా నేనున్నానంటూ అన్ని రకాలుగా అండదండలు అందిస్తూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా ముందు చూపుతో పరిపాలన చేస్తూ ఆర్థిక సమస్యలతో సతమతమవుతూ కంటి చూపు కోల్పోయి దృష్టిలోపం ఉన్న వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి చేపట్టిన బృహత్తర కార్యక్రమే కంటి వెలుగు కార్యక్రమమన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యసాధనకు కృషి చేయాలని, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ నేతృత్వంలో ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని



కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొట్టా విజయ కిరణ్, జడ్పీటీసి మందలపు కృష్ణకుమార్తి శేషు, దేవాలయ చైర్మన్ కామిశెట్టి నరసింహారావు, గ్రామశాఖ అధ్యక్షుడు ముడియాల వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపిపి పిడమర్తి రమేష్‌బాబు, పోచం పూర్ణయ్య, మట్టిపల్లి, గడ్డం రాంరెడ్డి, జంగం రామారావు, వట్టి వెంకటేశ్వర్లు, కాసాని శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గాలి, నీరు, భూమిని కలుషితం చేసే రసాయన పరిశ్రమలను అడ్డుకుందాం

*మునుగోడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ప్రజల ప్రాణాలను హరించే ఫార్మా కంపెనీల నిర్మాణాలను రాజకీయాలకతీతంగా అడ్డుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం కోరారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఫార్మా కంపెనీ ఏర్పాటు వ్యతిరేక మహాధర్నా కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లోరైడ్ పీడిత ప్రాంతమైన మునుగోడు ప్రాంతంలో గత 60 సంవత్సరాలుగడా కనీసం తాగు నీరు లేక వేలాది మంది అంగవైకల్యం తదితర వ్యాధిగ్రస్తులుగా మారారన్నారు. ఫార్మా పరిశ్రమల నిర్మాణంతో అనేక రోగాల బారిన పడక తప్పదన్నారు. ఫార్మా కంపెనీ అనుమతులు రద్దు అయ్యే వరకు పోరాడతామన్నారు. ఈ నెల 16న జరిగే మహాధర్నాలో రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఫారా ్మ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు



భీమనపల్లి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసి మిర్యాల వెంకటేశ్వర్లు, అంజయ్యగౌడ్, గురిజా రామచంద్రం, పోలగోని సైదులుగౌడ్, బొజ్జ శ్రీను, బొలుగూరి లింగయ్య, ఈద శరత్‌బాబు, వెంకటేశ్వర్లు, బొలుగూరి నర్సింహ, కైలాస్, తాటికొండ సైదులు తదితరులు

# పోరాట ఫలితంగానే వేతనాల పెంపు

*నడిగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సిఐటియు పోరాట ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మ్రికుల వేతనాలను ప్రభుత్వం పెంచిందని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న అన్నారు. గత 10 ఏళ్లుగా నెలకు రూ. 1000 మాత్రమే వేతనాలను చెల్లిస్తుండడంతో భోజన పథక కార్మికులు ఆర్ధిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. దశల వారీగా పోరాటాలు చేయడంతో ప్రభుత్వం వేతనాలను రూ. 3 వేలకు పెంచిందన్నారు. నెలవారీగా వేతనాలను చెల్లించాలన్నారు. అదే విధంగా పెంచిన బిల్లులను కూడా అమలు చేయాలన్నారు. పెరిగిన ధరలకనుగుణంగా భోజన పథక బిల్లులను మరింత పెంచాలన్నారు.

# రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*నడిగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఆహార భద్రతా కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ కొంత కాలంగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డుల కోసం ధరఖాస్తులు చేసుకుని సంవత్సరం గడిచినా మంజూరు కాలేదంటున్నారు. రేషన్ కార్డులు ఉన్న వారికి మాత్రమే ఆరోగ్యశ్రీ పథకం వర్తిస్తుంది. కార్డు లేని వారు ఆరోగ్యశ్రీ పథక సేవలకు దూరమవుతున్నారు. ధరఖాస్తులు చేసుకుని కార్డుల మంజూరు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని పలువురు ధరఖాస్తుదారులు కోరుతున్నారు.

# సాయి మందిరానికి రూ.25 వేలు విరాళం

*నడిగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ సిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి సోమవారం విరాళం ప్రకటించారు. నడిగూడెంకు చెందిన కొరట్ల రామకృష్ణ సువర్ణ దంపతులు రూ. 25 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. దాతలు సహకరిస్తుండడంతో భోజనశాల నిర్మాణ పనులు వేగవంతం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి ట్రస్టు అధ్యక్షుడు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# 120 మందికి కంటి పరీక్షలు

*నడిగూడెం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి పరిశీలించారు. 120 మందికి కంటి పరీక్షలు చేయగా రికార్డులను తనిఖీ చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరికీ తెలియజేసి కంటి పరీక్షలు చేయించుకునేలా కృషి చేయాలన్నారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, వైద్య సిబ్బంది 18 సంవత్సరాలు నిండిన వారందరికీ కంటి పరీక్షలు చేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మురికి కూపంగా మారిన సర్వీస్ రోడ్డు

*మునగాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



సర్వీస్ రోడ్డు మురికి కూపంగా మారిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే 65 నెంబర్ జాతీయ రహదారి వెంబడి ఉన్న సర్వీస్ రోడ్డు స్థానిక కనకదుర్గ దేవాలయం పక్కన జిఎంఆర్ సంస్థ అస్తవ్యస్త నిర్వహణతో మురుగు నీరు సర్వీస్ రోడ్డుపై ప్రవహిస్తుంది. సర్వీస్ రోడ్డు పరిశుభ్రతకు కరువై, చెత్తకుప్పలతో అస్తవ్యస్తంగా ఉండడంతో దోమలు భీభత్సంగా తయారయ్యాయి. సర్వీస్ రోడ్డు వెంట నివాసం ఉంటున్న ప్రజల పరిస్థితి వర్ణనాతీతం. అసలే దోమల బెడద తీవ్రంగా ఉండి ఇబ్బందులు పడుతున్న తరుణంలో సర్వీస్ రోడ్డుపై డ్రైనేజి నీరు ప్రవహించి రాకపోకలకు, పాదచారులకు ఇబ్బందిగా తయారైంది. దీనిపై సంబంధిత గ్రామపంచాయితీ పాలకవర్గం చూసీచూడనట్లు వ్యవహరించడం గమనార్హం. ప్రజా సమస్యలు మెండుగా ఉన్నప్పటికీ గ్రామ సర్పంచ్ తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడంతో ప్రజలు చెప్పుకోలేక సమస్యల మధ్యన మగ్గుతున్నారు. రహదారి వెంట ప్రయాణించే వాహనదారులకు రహదారిపై ఉన్న బురద నీరు పాదచారులపై పడి అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమస్యపై స్పందించి సర్వీస్ రోడ్డుపై ప్రవహరించే మురుగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

*చిట్యాల, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం నల్లగొండ జిల్లా క్యాలెండర్‌ను సోమవారం మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, చేతివృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అవిశెట్టి శంకరయ్యలు చిట్యాలలో ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన ఈ కార్యక్రమంలో వారు రజక వృత్తిదారుల సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిదారుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు అక్కినపల్లి నాగయ్య, ఐతరాజు యాదయ్య, రుద్రారపు పెద్దులు, పాలమాకుల అర్జున్, నలపరాజు శేఖర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు కడగంచి నర్సింహ, నాగయ్య పాల్గొన్నారు.

# మార్కెట్ అభివృద్ధికి కృషి చేస్తాం: చైర్మన్

*నిడమనూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



మండల అభివృద్ధికి కృషి చేస్తానని మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నిడమనూరు మార్కెట్ కమిటీ పాలక మండలి తొలి సమావేశం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ సిబ్బంది, పాలక మండలి సభ్యుల పరిచయ కార్యక్రమం జరిగింది. అనంతరం చైర్మన్ మర్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ పాలకమండలి, మార్కెట్ కమిటీ అధికారుల సహకారంతో రైతులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరాలను నారమ్మగూడెం, సత్యనారాయణపురం గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కెట్ కమిటీ ఆదాయ వనరుల పెంపుతో రహదారులను మార్కెట్ కమిటీ పరిధిలో మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అందుకు పాలకవర్గం, మార్కెట్ కమిటీ, సిబ్బంది సమిష్టి సహకారంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద వేణు, వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, డైరెక్టర్లు శ్రీనివాసరావు, గోగుల వెంకన్న, నర్సింగ్ లచ్చయ్య, గడ్డం సత్యనారాయణరెడ్డి, సత్యవతి, రేపాల శ్రీనివాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి దిగ్బంధనం విజయవంతం

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*



తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియ జరుగుతున్నందున పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించి మాదిగ, ఉపకులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మహాజన సోషలిస్టు పార్ట నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పిల ఆధ్వర్యంలో మండలంలోని గుండ్రాంపల్లిలో జాతీయ రహదారి దిగ్బంధనం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై బైటాయించి నినాదాలు చేస్తున్న నాయకులను, కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు తరలించి సాయంత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా మేడి శంకర్ మాట్లాడుతూ దేశంలో పరిష్కారం కావాల్సిన సమస్యల్లో ఎస్సీ వర్గీకరణ అంశం ముఖ్యమైందన్నారు. బిజెపి నిర్లక్ష్యంగా వ్యవహరించకపోతే ఎస్సీ వర్గీకరణ ఇప్పటికే జరిగేదన్నారు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో మాదిగలకు ఇచ్చిన మాటను బిజెపి ప్రభుత్వం నిలుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బకరం శ్రీనివాస్, బొజ్జ చిన్న, ఎరసాని గోపాల్, నోముల పురుషోత్తం, పెరిక లింగస్వామి, బొజ్జ దేవయ్య, బుస్సు శ్రీనివాస్, మధుసూదన్, శివశంకర్ తదితరులు పాల్గొనా న్నరు.

# పులిచర్ల పాఠశాలకు పూర్వ విద్యార్థి బిక్కుమండ్ల సుదీర్ ఆర్థిక సహాయం

*పెద్దవూర, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పులిచర్లలో పూర్వ విద్యార్థి బిక్కుమండ్ల సుదీర్‌కుమార్ ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన సరస్వతిదేవి ఆలయం ప్రారంభోత్సవం సందర్భంగా పులిచర్ల ఉపసర ్పంచ్ బొడ్డుపల్లి చిరంజీవి ప్రజాపతి ఆద్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు స్టడీ మెటీరియల్, పరీక్ష సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విగ్రహదాత, మెటీరియల్ దాత బిక్కుమండ్ల సుధీర్‌కుమార్, మిత్ర మండలి గ్రామ పురోహితులు శ్రీనివాసశర్మ, ప్రాధానోపాధ్యాయులు సుదర్శన్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఒకేసారి రుణమాఫి చేయాలి

*రామన్నపేట, ఫిబ్రవరి13 ప్రభాతవార్త*



రైతులకు ఇచ్చిన హామీల ప్రకారం ఒకేసారి రుణమాఫిచేయాలని సోమవారం కాంగ్రెస్ పార్టి ఆద్వర్యంలో నాయకులు స్థానిక తహశీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేసారు. ఈ స ందర్భంగా మాజి ఎంపిటిసి సాల్వేరు అశోక్, కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు ఎండి జమీరుద్దీన్ మాట్లాడారు రాష్ట్రంలోని రైతులందరికి ఒకేసారి లక్ష రూపాయల వరకు రుణమాఫి చేస్తా అని హామి ఇచ్చిన ముఖ్యమంత్రి నెరవేర్చాలని అలాగే దళితులకు 3 ఎకరాల భూమిని కేటాయించాలని ఇల్లు లేని నిరుపేదలకు డబుల్‌బెడ్ రూంలు పంపిణి చేయాలని డిమాండ్ చేశారు. నిరుపేదలైన దళితులకు దళితబందు మంజూరు చేయడంతో పాటు అర్హులైన వారికి రేషన్‌కార్డులు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నంగునూరు యాదయ్య, నోముల లింగస్వామి, మహేశ్వరం అశోక్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించాలి

*నల్లగొండటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

ఈ నెల 15 నుండి మార్చి 2 వరకు నిర్వహించనున్న ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను ప్రభుత్వ నియమ నిబంధనలననుసరించి సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి, డీఈసీ కన్వీనర్ దస్రునాయక్ అన్నారు. సోమవారం జిల్లా పరీక్షల కమిటీ ఇంటర్మీడియెట్ ఆధ్వర్యంలో ప్రాక్టికల్ ఎగ్జామినేషన్ సెంటర్స్ చీఫ్ సూపరింటెండెంట్‌లకు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ లెక్చరర్స్ అసోసియేషన్ భవనంలో అవగాహన సదస్సు దస్రునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రాక్టికల్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి 12 వరకు, మద్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భానునాయక్, నరేంద్రకుమార్, మహ్మద్ ఇస్మాయిల్, హైపవర్ కమిటీ సభ్యులు బండ ధనరాజు, అవగాహన కలి ంచారు. ఈ సందర్భంగా దస్రునాయక్ మాట్లాడుతూ ప్రాక్టికల్ పరీక్షలను అత్యంత సమర్ధవంతంగా పారదర్శకంగా నిబంధనలకు లోబడి దిగ్విజయంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికలు



వేములపల్లి, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త):
వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులను ఎన్నుకొనుటకు గాను సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎన్నికల అధికారి సహకారశాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ కె.సురేష్ ఆధ్వర్యంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించారు. 183మంది సభ్యులకు గాను 8మంది సభ్యులను ఎన్నుకొనుటకు జరిగిన ఎన్నికల్లో 22మంది ఎన్నికల బరిలో నిలిచారు. హోరాహోరీగా జరిగిన ఎన్నికల్లో ఒక్క సభ్యుడు మినహా 182మంది పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంఠగా భరితంగా జరిగిన ఎన్నికల్లో మహిళ కోటలో మారేపెద్ది సైదమ్మ 99ఓట్లు, మద్దెబోయిన నాగమ్మ 83ఓట్లు సాధించి కార్యవర్గ సభ్యులు గెలుపొందారు. మిగిలిన జనరల్ కోటలో 7గురు సభ్యులను ఎన్నుకొనుటకు గాను 18మంది బరిలో ఉన్నారు. వీరిలో మద్దెబోయిన పెద్ద వెంకన్న 99, చింతకాయల వీరేంద్రకుమార్ 91, ఉత్తేర్ల జానకిరాములు 90, చెన్నబోయిన శ్రీను 89, పేరబోయిన ఆంజనేయులు 86, మద్దెబోయిన చిన్న వెంకటయ్య 84, ఉత్తేర్ల వెంకన్న 83 ఓట్లు సాధించి కార్యవర్గ సభ్యులుగా విజయం సాధించారు. ఈనెల 15న అధ్యక్షుడు, ఆఫీసు బేరర్ల ఎన్నిక :ఆమనగల్లు గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడు, ఆఫీసు బేరర్ల ఎన్నికకు గాను ఈనెల 15 తేదీన గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్నికల అధికారి కె.సురేష్ తెలియజేశారు. ఉదయం 9గంటలకు జరుగనున్న సమావేశానికి సభ్యులు సకాలంలో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. ఎన్నిక సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా వేములపల్లి ఎస్ఐ ఎస్ శ్రీను గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నిక సిబ్బంది విజయకృష్ణ, మహమ్మద్ ఆయూబ్ తోపాటు రావుల ఎల్లమ్మ, సాకి పుష్పమ్మ, ఉత్తర్ల వెంకటేశ్వర్లు, నార్ల అంతయ్య, పేరబోయిన ముత్తయ్య, పేరబోయిన సైదులు, బారిగెల కోటయ్య, రావుల ఆంజనేయులు, రావుల విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభ

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)
గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభను నిర్వహించనున్నట్లు సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్ అన్నారు. మండలంలోని ఏపూర్ గ్రామంలో గ్రామపంచాయితీ కార్యాలయ ఆవరణలో సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. మురుగు కాలువల శుభ్రత, పారిశుధ్య పనులు, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు సభ దృష్టికి తీసుకురాగా ఆమె సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరించాలని కోరారు. ఆదాయ వ్యయాలను పంచాయితీ కార్యదర్శి మేకల వెకటేశ్వర్లు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వలిగొండ గోపాల్, తాటి మానస బాలకృష్ణ, ప్రధానోపాధ్యాయులు సోమగాని సైదులు, సుధాకర్‌రెడ్డి, అంగన్‌వాడీలు ధనలక్ష్మి, హంసమ్మ, ఆశా కార్యకర్తలు జ్యోతి, యాదమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు



# దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ

నల్లగొండ టౌన్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర నియామక మండలి బోర్డు ఆదేశాల మేరకు పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ప్రిలిమినరీ రాత పరీక్షలో అర్హత సాధించిన 4790 మంది అభ్యర్థులకు ఈ నెల 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు దేహదారుఢ్య పరీక్ష నిర్వహించుటకు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంను జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు సందర్శించి అభ్యర్థులకు కావాల్సిన వసతులపై పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేహదారుఢ్య పరీక్షలను పూర్తి సాంకేతిక పరిజ్ఞానంతో పారదర్శకంగా నిర్వహిస్తున్నామని, ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు నిర్వహించే దేహదారుఢ్య పరీక్షను రేడియో వేవ్, సెన్సార్ పద్ధతుల్లో నిర్వహిస్తామని వెల్లడించారు. 4790 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు ఎంపిక కాగా వారిలో 1388 మంది మహిళా అభ్యర్థులు అర్హత సాదించినట్లు తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా గ్రౌండ్ మొత్తం సిసి కెమెరాల పర్యవేక్షణలో దేహదారుఢ్య పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అభ్యర్థులు ఆత్మస్థైర్యంతో విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మాయమాటలు చెప్పే వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించే మైదానంలో సాంకేతిక, ఇతర సౌకర్యాలకు గురించి సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యే వారు రాష్ట్ర నియామక మండలి జారీ చేసిన అనుమతి పత్రం, అభ్యర్థి స్వీయ సంతకంతో కూడిన పార్టు -2 అప్లికేషన్ ఫారమ్, తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన తమ స్వీయ సంతకాలతో కూడిన కుల ధృవీకరణ పత్రం నకలుతో పాటు పోలీస్ నియామక మండలి సూచించిన ఇతర పత్రాలను తీసుకురావాలన్నారు. పరీక్ష నిర్వహణలో ప్రతి అభ్యర్థి అధికారుల సూచనలు పాటిస్తూ సహకరించాలన్నారు. బయోమెట్రిక్ పద్ధతిలో అభ్యర్థుల పరిశీలన ఉన్నందున చేతివేళ్లకు గోరింటాకు, ఇతర రంగులు వేసుకోరాదన్నారు.

# కాయలే ఆకులై ఆకర్షణ



చిట్యాల రూరల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా జాతీయ రహదారి, గ్రామాలకు వెళ్లే రహదారుల వెంట పలు చోట్ల బురుగు మొక్కలు నాటారు. ప్రస్తుతం ఈ మొక్కలు ఏపుగా పెరగడంతో ఆ చెట్టుకు ఆకులు అన్నీ రాలిపోవడంతో కొమ్మ కొమ్మకు కాసిన కాయలు ఆ రహదారుల గుండా వెళ్లే వాహనదారులను, ప్రయాణికులను ఆకట్టుకుంటున్నాయి.

# అమరుడైన సైనికుడా సాంగ్ సిడిని ఆవిష్కరించిన మంత్రి హరీష్‌రావు

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 (ప్రభాతవార్త)



తెలంగాణ రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా సోమవారం హైద్రాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో అమరుడైన సైనికుడా సాంగ్ సిడిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి రంగయ్య, గుండాల మల్లేశం, పొబత్తిని రాజేష్, ధీరజ్ యాక్టర్ పొకబత్తిని రాజు శివరాం, శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

# నేటి నుండి 14వ వార్డులో కంటి వెలుగు శిబిరం

నల్లగొండటౌన్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
నేటి నుండి పట్టణంలోని 14వ వార్డు మర్రిగూడలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటి వెలుగు శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ కెవి రమణాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుకు సంబంధించిన ప్రజలు కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మున్సిపల్ సిబ్బంది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు సౌకర్యాలను కల్పించాలని ఆదేశించారు.

# నేడు ఇటుకలపహాడ్‌లో బొడ్రాయి ప్రతిష్ట

శాలిగౌరారం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండలంలోని ఇటుకలపహాడ్ గ్రామంలో ఈ నెల 14 నుండి 16 వరకు శ్రీ మహాదేవ దేవస్థానం ప్రాంగణంలోని బొడ్రాయి ప్రతిష్టాపన అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ శీలం యాదయ్య తెలిపారు. 14న గణపతి పూజ, యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ట, హోమం, 15న మండప పూజలు, దీక్ష మూలమంత్ర హోమాలు, మండప పూజలు, 16న ధ్వజస్తంభం, విగ్రహ నాభిశిల ప్రతిష్ట కార్యక్రమం, అష్టబలి, శిఖరాభిషేకం, మహా పూర్ణాహుతి, తీర్థప్రసాద వితరణతో ప్రతిష్టాపన మహోత్సవాలు ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకోవాలన్నారు.

# రేపు అనురాగ్‌లో క్యాంపస్ సెలక్షన్స్

అనంతగిరి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 15న టాస్క్ ఆధ్వర్యంలో జెన్‌ప్యాక్ట్ కంపెనీ వారి ఆధ్వర్యంలో క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి శివప్రసాద్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో 2020, 2021, 2022, 2023 సంవత్సరాల్లో ఏదైనా జనరల్ డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన వారు ఎంబిఏ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు క్యాంపస్ సెలక్షన్స్‌లో పాల్గొనవచ్చన్నారు.

# ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృతి

పాలకవీడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు రైలు ఢీకొని వ్యక్తి మృత చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే కొప్పుల వీరభద్ర(25) ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. సరైన భద్రత లేక తరుచు ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి భద్రత ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

# నేడు డెక్కన్ సిమెంట్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

పాలకవీడు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త
మండలంలోని భవానిపురం డెక్కన్ సిమెంట్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నేడు మండలంలోని రావిపహాడ్, మహంకాళిగూడెం, జాన్‌పహాడ్, శూన్యపహాడ్, చెరువు తండా, కొత్త తండా, కల్మెట్‌తండా గ్రామాల్లో మిర్యాలగూడ బాలాజి హాస్పిటల్స్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరాజు, జీఎం నాగమల్లేశ్వరరావులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చౌటుప్పల్ ఊర చెరువును అభివృద్ధి చేస్తాం

## ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని ఊర చెరువును అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఊర చెరువును ఆయన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్లతో కలిసి ఆయన పర్యటించి పరిశీలించారు. గాంధీ పార్కును సందర్శించి పరిశీలించారు. ఊర చెరువు కట్టపై పర్యటించి చెరువు అభివృద్ధి, చెరువు ది గువన ఉన్న కాలనీలు, నివాస సముదాయాల్లో పర్యటించి సమీక్షించారు. అనంతరం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆమోదయోగ్యంగా పట్టణాభివృద్ధి చేసి చూపుదామన్నారు. గాంధీ పార్కును అన్ని వర్గాల ప్రజలు విశ్రాంతి తీసుకునే విధంగా పార్కును అభివృద్ధి





చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ డిఇ విశ్వేశ్వరరావు, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, నారాయణపురం జెడ్పీటిసి భానుమతి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బండమీది మల్లేశం, తాడూరి శిరీష పరమేష్, దండ హిమబిందు అరుణ్, సుల్తాన్ రాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణ, ఆలె నాగరాజు, పోలోజు వనజ, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల, బాబా షరీఫ్, విజయలక్ష్మీ, కాంశెట్టి శైలజ, ఉబ్బు వరమ్మ, నాయకులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, ఎండి.ఖలీల్, పాశం సంజయ్‌బాబు, కానుగుల వెంకటయ్య, మునుకుంట్ల సత్యనారాయణ, కానుగు శేఖర్, ఊడుగు రమేష్, వీరమల్ల యాదయ్య తదితరులున్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పాలకుర్ల శివయ్యగౌడ్ ఫౌండేసన్ ఆద్వర్యంలో స్థానిక మున్సిపాలిటీలో సోమవారం పనిచేస్తున్న పారిశుద్య మహిళలను డా॥శ్వేతా ప్రియాంక ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. వారికి చీరెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, మున్సిపల్ జవాన్ బోదుల నర్సంహా, ఫౌండేషన్ సభ్యులు పాలకూర్ల భాను, కావ్య, శిరీష తదితరులున్నారు.

# బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద ఎమ్మార్పీఎస్ ఆద్వరయంలో జాతీయ రహదారి దిగ్బందనం

చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని బొర్రోళ్లగూడెం స్టేజి వద్ద జాతీయ రహదారిపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయ దిగ్భందనం కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా రహదారిపై టైర్లు వేసి మంటలు ఏర్పాటు చేసి రాకపోకలను స్తంభింపజేశారు. ఈ సందర్భంగా మాదిగ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అద్యక్షులు సందె కార్తీక్ మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ కోసం బిజెపి ప్రభుత్వం గత 8సం.రాలుగా నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తుందన్నారు. ఇప్పటికైనా మాదిగలకు ఇచి.న హామీ మేరకు వర్గీకరణకు పార్లమెంట్‌లో చట్టబద్దత కల్పించాలన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఇన్స్‌పెక్టర్ మల్లికార్జున్‌రెడ్డి పోలీసు సిబ్బందితో అక్కడికి వెళ్లి ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని రాకపోకలను సుగమమం చేశారు. ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ బోయ లింగస్వామి ఆద్వర్యంలో జరిగిన ఈ



కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఊదరి నరసింహా, బోసి బండారి డేవిడ్, అంజయ్య, వనిపాక రాజేష్, బోదుల రాజేష్, బోయ శ్రావణ్‌కుమార్ తదితరులున్నారు.

# నేడు శ్రీ లింగ బస్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవము

## కల్యాణోత్సవాల్లో పాల్గొననున్న ఎమ్మెల్యే పైళ్ల దంపతులు

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం పడమటి సోమారంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బస్వేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా నేడు కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవతో పూజలు మొదలై గణపతి పూజ, స్వామి వారి అభిషేకం, ఆంజనేయ స్వామి అభిషేకం, స్వామి వారి ఊరేగింపు, ఎదుర్కోళ్ల కార్యక్రమం, అనంతరం బ్రహ్మశ్రీ యలమంచి రాజశేఖర్ శశర్మ, ఝుర్పుల రాంసింగ్, పుణ్యాసింగ్‌లచే శ్రీ లింగబస్వేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించనున్నారు. కల్యాణ మహోత్సవాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి దంపతులు పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించనున్నారు. ఈ నెల 15న అగ్ని ప్రతిష్ట, అగ్ని గుండాలు, స్వామి వారు అగ్నిగుండంలో ప్రవేశించుట, 16న తెల్లవారుజామున స్వామివారి విమాన రథోత్సవం నిర్వహించనున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు ఆలయ ప్రాంగణంలో సాంస్కృతి కార్యక్రమాలు, క్రీడా పోటీలు, గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ బస్వారెడ్డి తెలిపారు.

# దండుమల్కాపురంలో దివీస్ ఉచిత వైద్య శిబిరం



చౌటుప్పల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచు యాదగిరి, ఎంపిటిసి శ్రీనివాస్‌రావులు ప్రారంభించగా వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాద్యాయులు శ్రీనివాస్, కోటేశ్వర్‌రావు, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంటకరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, ఉపాద్యాయులు తదితరులున్నారు.

# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందజేత

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడెం గ్రామంలోనిఒ శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, ఆలయ చైర్మన్ దండెబోయిన స్వామి, కొండమడుగు మాజీ ఎంపిటిసి కడెం చంద్రశేఖర్, ఉత్సవ కమిటీ సభ్యులు పంజాల బాలరాజు, మంచాల నరహరి, పంజాల విజయ్, ఆల్వాల దుర్గయ్య, మంచాల వెంకటస్వామి తదితరులున్నారు.

# గుడిమల్కాపురంలో రూ.25 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణం

సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



జుగ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని సర్పంచు మన్నె పుష్పలత చిత్రసేనారెడ్డి అన్నారు. గుడిమల్కాపురంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడి డ సహకారంతో ఎన్ఆర్ ఇజిఎస్ నిధుల రూ. 25 లక్షలతో చేపట్టిన సిసి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువ నిర్మాణ పనులను సోమవారం వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, మన్నె చిత్రసేనారెడ్డి, సిద్దగోని శ్రీనివాస్, ఊడుగు శ్రీను, గడాల రాజు, రాములమ్మ, మల్లమ్మ తదితరులున్నారు.

# రహదారి పనుల నిర్లక్ష్యంపై గడ్డిపల్లిలో గ్రామస్తుల రాస్తారోకో

## - దుమ్ము దూళితో ఇబ్బంది పడుతున్నాం
## - అధికారుల,కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై

*గరిడేపల్లి పిబ్రవరి 13 ప్రభాతవార్త*

అధికారుల అలసత్వం...కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో విసుగుచెందిన గ్రామస్తులు రోడ్డెక్కారు...రహదారి నిర్మాణపు పనుల చేపట్టటంపై నిర్లక్ష్యం వహిస్తున్నారని నిరసన వ్యక్తం చేశారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో సూర్యాపేట - గరిడేపల్లి ప్రధానరహదారి పనులు చేపట్టటంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటు సోమవారం సాయంత్రం 6గంటల సమయంలో గ్రామస్తులు రాస్తారోకో చేపట్టారు. సుమారు రెండుగంటల పాటు నిరసన వ్యక్తం చేయటంతో రహదారికి ఇరువైపుల పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. పెన్‌పహాడ్ మండలం దూపాడ్ నుంచి గరిడేపల్లి వరకు ఇటివల



రహదారి పనులు చేపట్టారు. గడ్డిపల్లిలో తప్ప మిగిలిన రోడ్డు పనులను పూర్తిచేశారు. గడ్డిపల్లిలో మా త్రం కంకరపోసి రోలింగ్ చేసి వదిలివేశారు. దీంతో రోడ్డుపై దుమ్ము, దూళితో ప్రజలు సతమతమవుతున్నారని గ్రామస్తులు తెలిపారు. భగీరథ పైపులైన్ పగిలిన కారణంగా ఆలస్యమైందని తెలిసి భగీరథపైప్‌లైన్ కూడా బాగుచేసి రోజులు గడుస్తున్నాయని అయినా నిర్మాణపు పనులను ప్రా రంభించకుండ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో రోడ్డెక్కాల్సి వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. వాహ నాలు వెళ్లే సమయంలో దుమ్ము,దూళితో అనారోగ్యపాలు కావాల్సి వస్తుందని, కొన్ని వాహనాల వేగానికి కంకరరాళ్లు వచ్చి పాదాచారులకు తగిలి గాయాల పాల వుతున్నారని తెలిపారు. కంకరరోడ్డుపై కనీసం వాటర్‌టాంక్‌తో నీళ్లు కూడా చల్లకుండ నిర్లక్ష్యంగా ఉంటున్నారని తెలిపారు. వారంరోజులుగా అడుతున్నా రోడ్డు పనులు ఎందుకు చేపట్టటంలేదని వారు ప్రశ్నించారు. రాస్తారోకో విషయాన్ని తెలుసుకుని అక్కడికి పోలీసులు వచ్చి గ్రామస్తులకు నచ్చచెప్పటంతో రాస్తారోకో విరమించారు. .రెండు రోజుల్లో పూర్తిచేస్తా : ఆర్అండ్‌బి డిఇ రోడ్డు నిర్మాణపు పనుల్లో భాగంగా మిషన్ భగీరథ పైపులైన్ పగిలింది దీంతో పనులలో ఆలస్యం జరిగిందని ఆర్అండ్‌బి డిఇ మహిపాల్‌రెడ్డి తెలిపారు. మంగళవా రం పైప్‌లైన్‌లను పరిశీలించి బుధవారం రోడ్డు నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు.

# ఇరువర్గాల ఆధ్వర్యంలో ప్రజాగోస బిజెపి బరోస సమావేశాలు

*గరిడేపల్లి,పిబ్రవరి 13 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలం కీతవారిగూడెం, రేగులగడ్డతండ, తాళ్లమొల్కాపురం గ్రామాల్లో సోమవారం బిజెపికి చెందిన రెండు వర్గాల నాయకులు ప్రజాగోస బిజెపి బరోస సమావేశాలను నిర్వహించారు. ఇరువర్గాలకు చెందిన నాయకులు ఎవరికి వారు నియోజకవర్గాల నాయకులను పిలిపించి గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈసందర్భంగా తాళ్లమొల్కాపురం రేగులగడ్డ తండా గ్రామాల్లో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యారెడ్డి మాట్లాడుతు కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మ కంగా ప్రవేశపెట్టిన ఈశ్రమ కార్డుల,ఆయుష్మాన్ భారత్ పై ప్రజలకు వివరించారు. రైతులకు ఫసల్ భీమా పథకం, ఎరువుల సబ్సిడీ, ఉజ్వలగ్యాస్, జీవన్‌జ్యోతిపై వివరిస్తు రా ష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వ వైపాల్యాలను ఎత్తిచూపారు. గ్రామాల్లో వైకుంఠధామం, పల్లెప్రకృతివనాలు లాంటి పనులు కేంద్రం నిధులతో జరుగుతున్న విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. కీతవారిగూడెం






గ్రామంలో జరిగిన సమావేశంలో జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల, అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతు దేశసంపదపై కన్నేసిన కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీని స్థాపించారని ఆరోపించారు. కార్యక్రమంలో హుజుర్‌నగర్ టౌన్ అద్యక్షులు ముసుకుల చంద్రారెడ్డి, ఈసమావేశాల్లో కీతవారిగూడెంలో జిల్లా ఓబిసి ఉపాధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్‌మీడియా కన్వీనర్ గంధం సతీష్, రామినేని కృష్ణయ్య, చిత్తలూరి సోమయ్య, మంద వెంకటేశ్వర్లు, తాళ్లమొల్కాపురం, రేగులగడ్డతండా గ్రామాల్లో అసెంబ్లీ శక్తికేం ద్రాల కోఆర్డినేట్ కన్వీనర్ అంబళ్ల నరేష్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బాల వెంకటేశ్వర్లు, గుండెబోయిన వీరబాబు, గరిడేపల్లి మండల బిజెపి అద్యక్షులు నర్సింగ్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిధులు కేంద్రానివి..ప్రచారం రాష్ట్రానిది

## పథకాల అమల్లో కేంద్రానిదే అధిక వాటా
## మిర్యాలగూడ అసెంబ్లీ పాలక్ కవిత

*మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత ్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ సీ ్కమ్ కింద సిసి రోడ్లు, రైతువేదిక నిర్మాణాలు, డంపింగ్‌యార్డులు, వైకుంఠదామాలకు గ్రామపంచాయతీల నిర్వహణకు కేంద్రం నిధులు కేటాయిస్తుంటే..తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం తామే అభివృద్ధి చేసున్నటు ్ల ప్రచారం చేసూ ్త ప్రజలను మభ్యపెడుతున్నారని మిర్యాలగూడ అసెంబీ ్ల పాలక్ కవిత అన్నారు. మిర్యాలగూడ మండలం అవంతీపురం, అలగడప గ్రామాల్లో ప్రజాగోస-బిజెపి భరోసా సమావేశాన్ని నిర ్వహించారు. ముఖ ్యఅతిధిగా అమె హాజరై మాటా ్లడుతూ రైతుల పంటల సాగులో రాయితీలు ఎతే ్తసి వారి అత్మహత్యలకు ప్రభుత ్వం కారణమవుతుందని అరోపించారు. బిజెపి క్షేత్రసా ్థయిలో బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత ్వ వైఫల్యాలను ఎప ్పటికప ్పడు ప్రజలకు వివరించాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, రేపాల పురుషోత ్తంరెడ్డి, కొండేటి సరిత, దొండపాటి వెంకట్‌రెడ్డి, భాషా, పులి విద్యాసాగర్,



సత్యప్రసాద్, జంగిలి రవికుమార్‌యాదవ్, చౌగాని వెంకన్న, మంద శివ, మహేశ ్వపురం యాదమ్మ, అంతటి వెంకన్న, కాంబ్లె భగవాన్, పూసపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వేల్‌లో డబుల్ బెడ్ రూం రిజర్వేషన్లు ఖరారు



*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రెండు పడకల గదుల కోసం సోమవారం లబ్ధిదారుల రిజర్వేషన్ల ఎంపిక గ్రామ సభా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శ్రీనివాస్ రాజు, ఎంపిడిఓ రాములుల ఆద్వర్యంలో లబ్ధిదారుల ఎంపిక కోసం రిజర్వేషన్లను కేటాయించారు. మొత్తం 64 గృహాలను నిర్మించగా అందులో ఎస్సీలకు 32, వికలాంగులకు-3, మైనార్టీలకు-3, ఎస్టీలకు -1, ఓబిసిలకు 25 గృహాలను ఆయా కేటగిరిల వారిగా కేటాయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు కట్టెల భిక్షపతి, గ్రామ ప్రజలు తదితరులున్నారు.

# సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

సూర్యాపేట పోస్టల్ డివిజన్ పరిధిలో సుకన్య సమృద్ధి యోజన కింద 1615 ఖాతాలు లక్ష్యంగా పెట్టుకొని రెండు రోజుల్లో లక్ష్యానికి మించి 1652 ఖాతాలు తెరిచి రికార్డ సా ్థయిలో చేసా ్తమని తపాలాశాఖ సూపరింటెండెంట్ వడ్డమూడి వెంకటేశ ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా అయన మాటా ్లడుతూ రాష్ట్రంలో 0-10 సంవత్సరాల లోపు వయసు గల అడ పిల్లల18.81 లక్షలు ఉన్నారని, ఈ అడపిల్లల తల్లిదండ్రులు అధిక వడ్డీ గల, అత్యంత లాభదాయకమైన ఈ సౌకర్యాన్ని సది ్వనియోగం చేసుకోవాలన్నారు. అయన వెంట అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎండి నయీమోద్దీన్‌లున్నారు.

# తారునాయక్‌కు ఘన నివాళి

*త్రిపురారం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

మండలంలోని వస్రాంతండాలో ఇటీవల మృతి చెందిన హైకోర్టు సీనియర్ న్యాయవాది ధనావత్ తారునాయక్ దశదినకర్మలో ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి పాల్గొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులరి ్పంచారు. ఈ సందర్భంగా అయన మాటా ్లడుతూ అట్టడుగు వర్గాల నుండి ఉన్నత విద్యావంతుడుగా న్యాయవాద వృత్తిని ఎంచుకొని పలువురికి న్యాయం అందించడంలో సహాయపడిన తారునాయక్ సేవలు మరవలేవన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ జిలా ్ల నాయకులు మార్తి భరత్‌రెడ్డి , అర్ఎస్ఎస్ మండల సమన ్వయకర ్త అనుముల అనంతరెడ్డి , శ్యామ్‌సుందర్‌రెడ్డి , బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం కల్పించాలి



*త్రిపురారం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త*

అందత్వ రహిత తెలంగాణ కొరకు రాష్ట్ర ప్రభుత ్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమంపై విస్తృత ప్రచారం కలి ్పంచాలని జడ్‌పిటిసి ధనావత్ భారతి అన్నారు. కంటివెలుగు 2వ విడత కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని వస్రాంతండాలో మండల వైద్యాధికారి డాక్టర్ రమావత్ శంకర్‌తో కలిసి కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ ప్రభుత ్వం చేపట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సది ్వనియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగారా గౌతమి, వైద్యాధికారి సంజయ్, టీమ్ లీడర్

# హక్కుల సాధన కొరకు ఐక్యంగా ఉద్యమిద్దాం

## -అమరవీరుల స్థూపం వద్ద వివోఏల నిరసన

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాధి కొరకు సెర్ప్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న తమకు పనికి తగిన వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ సంఘం సహాయకుల నాయకురాలు కప్పల లక్ష్మి అన్నారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం మిర్యాలగూడ డివిజన్ వ్యాప్తంగా హక్కుల సాధన కొరకు చేస్తున్న పోరాటంలో భాగంగా నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం సంఘాల ఏర్పాటులో కీలకభూమిక పోషించడంతో పాటు బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి తదితర రుణాలను అందించి వసూలు చేయడంలో అవిశ్రాంతంగా శ్రమిస్తున్న తమను శ్రమదోపిడి చేసి కేవలం రూ.3900లతో వేతనాలతో పనిచేయించుకోవడం అన్యాయమన్నారు. తమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాము ఇప్పటి వరకు ప్రజాస్వామ్యయుతంగా తమ నిరసనను వివిధ పద్ధతులలో తెలియజేసినప్పటికీ ప్రభుత్వంలో ఎలాంటి స్పందనలేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కొరకు జిల్లా కేంద్రంలో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు మల్లిరెడ్డి అరుణ, చెన్నబోయిన జానకి, శౌరమ్మ, మంగమ్మ, కృష్ణవేణి, రాజేశ్వరి, లక్ష్మి, చింతకాయల రేణుక, స్రవంతి, చంద్రకళ, మట్టపల్లి చంద్రశేఖర్, కుర్రా నాగా, డేవిడ్, అంకెపాక రాణి, జిల్లా పుష్ప, వెంకటేష్, సావిత్రి, జాన్, ప్రవీణ్, విజయలక్ష్మి, దేవకర్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉచిత భోజనం, పాఠ్యపుస్తకాలు, దుస్తులను అందించే ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దూళిపాల రామచంద్రయ్య అన్నారు. సోమవారం మండలంలోని జి.అన్నారం ప్రాథమిక పాఠశాలలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ్ సత్తయ్య సహకారంతో విద్యార్థులకు అటవస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ యాజమాన్యాల కింద పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు అందిస్తున్న సౌకర్యాలను వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, ప్రధానోపాధ్యాయులు మోతీలాల్, నాయకులు కోడిరెక్క నరస్వయ్య, ఖుర్రి సతీష్‌యాదవ్, దశరథ, లక్ష్మినారాయణ, కోటేష్, అనిల్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పశుసంపదను సంరక్షించుకోవాలి: విజయసింహారెడ్డి

మిర్యాలగూడ రూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వ్యవసాయంతో పాటు వ్యవసాయానుబంధరంగాల్లో ప్రధాన అదాయ వనరులో ఒకటైన పశుసంపద కీలకమని వాటిని సంరక్షించుకునేందుకు రైతులు ముందుకు రావాలని రాష్ట్ర అగ్రోస్ అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం యాదాద్రిపల్లిలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి , ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, సర్పంచ్ దుండిగాల యాదమ్మలతో కలిసి ఉచిత మినరల్ సప్లిమెంటరీ మందులను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడి పరిశ్రమను ప్రోత్సహించేందుకు రైతులు వాటికి రోగులు సోకకుండా ముందస్తుగా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో అందిస్తున్న ఉచిత విటమిన్, కాల్షియం, మినరల్స్ సప్లిమెంటరీ మందులతో పాటు టీకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి మాట్లాడుతూ సంవర్ధకశాఖ అధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 63 పశువులకు, 27 దూడలకు, చూడి పరీక్షలు, ఎదసూదలు , గర్భసంబంధమైన వ్యాధులకు చికిత్స చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలగడప పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఎంపిటిసి అవ్వనబోయిన వెంకటమ్మ, ఎఎంసి మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, పశువైద్యాధికారి డాక్టర్ అనుదీప్, పశువైద్య సిబ్బంది జానిపాషా, సుభానా, నాగరాజు, శ్రీకాంత్, మహిబూబా, వాలియా, గోలమిత్రలు నాగరాజు, హరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## లయన్స్‌క్లబ్ రీజియన్ మీట్

నల్లగొండ అర్బన్,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):

స్థానిక ఎస్‌వీఆర్ ఫంక్షన్ హాల్‌లో లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ రీజియన్ మీట్‌ను సోమవారం చైర్‌పర్సన్ సతీష్‌కుమార్ కోడె నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిని భీమయ్య, తీగల మోహనరావు, ప్రభాకర్‌రెడ్డి,తదితర క్లబ్ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ పరిధిలోగల క్లబ్‌లు ఈ సంవత్సరకాలంలో చేసిన సేవాకార్యక్రమాలను గుర్తించి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా మెడికల్ చెకప్ క్యాంపులు నిర్వహించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఎంసివి ప్రసాద్ మాట్లాడుతూ నేడు మనమంతా ప్రకృతిని కాపాడాలని అన్నారు. చెట్లను నాటాలని, వర్షపునీటిని త్రాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రకృతిని కాపాడి సహజ వనరలను వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వనం వ్యవస్థాపకులు మాజీ జిల్లా గవర్నర్ గోలి అమరేందర్‌రెడ్డి, నేతి రఘుపతి, కెవిన్ ప్రసాద్, జిల్లా నాయకులు బండా సాగర్‌రెడ్డి, శివశంకర్ సంపాద్రి, కెవి.ప్రసాద్, నాగమణిరెడ్డి, జోన్ చైర్‌పర్సన్‌లు గట్టుపెల్లి అశోక్‌రెడ్డి, అలుగుబెల్లి ఆదిరెడ్డి, పెండ్యాల సరిత, చిలుకూరు రామకృష్ణ,ఆయా క్లబ్‌ల అధ్యక్షులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. ఆశావర్కర్లు ఆహ్వాన పత్రిక అందజేస్తారని, ఆహ్వాన పత్రికలు అందినవారు వారు చెప్పిన సమయాన్ని వచ్చి వైద్య సిబ్బందికి సహకరించి కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. వారి వెంట చింతపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండూరు పవన్, వార్డు మెంబర్స్,క్యాంప్ మెడికల్ ఆఫీసర్ శుభశ్రీ,ఆప్తోమెజిస్ట్ రజిత, సూపర్వైజర్ విజయ, యాదయ్య, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక సేవలో బిఎల్ఆర్ మరోముందడుగు

మిర్యాలగూడ క్రైం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రముఖ సామాజికవేత్త, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) చేపట్టిన వివిధ సామాజిక సేవల పట్ల సేవలు ప్రజల్లో మన్ననలు పొంది విశేష ప్రజాదరణ చూరగొన్నాయి. అ సేవలను కొనసాగింపులో భాగంగా నూతన అలోచనను అవిష్కరణలో భాగంగా అడపిల్లలు కుటుంబానికి భారం కావద్దనే ఉద్దేశ్యంతో 0 నుండి 10ఏండ్ల వారికి సుకన్య సమృద్ధి యోజన పథకం కింద తమ సొంత డబ్బులతో వారి బ్యాంక్ ఖాతాల్లో డిపాజిట్లు చేయనున్నారు. ఈ సందర్భంగా హనుమాన్‌పేట కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి పయిడిమర్రి గోవర్ధనాచారి అధ్వర్యంలో అయన చిత్రపటానికి సోమవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేసే ఈ పథకంలో లబ్దిదారులు చెల్లించే తన వాట సొమ్మును బిఎల్ఆర్ తాను చెల్లి ంచి వారికి బ్యాంక్‌ల్లో జమ చేసిన పాస్‌పుస్తకాలను ఈనెల 18న అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదాం జానకిరాంరెడ్డి , మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

కేతేపల్లి,13ఫిబ్రవరి,(ప్రభాతవార్త):



మండలంలోని చీకటిగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని సోమవారం సర్పంచ్ కోట వెంకటేశ్వర్‌రావు తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించే సమయంలో ఆయన తనిఖీ చేసి రుచి చూసి సంతృప్తి చెందారు. ఈ తనిఖీలో సర్పంచ్‌తో పాటు బిఆర్ఎస్ నాయకుడు బొజ్జ సతీష్, హెచ్ఎం సుశీల, ఉపాధ్యాయురాలు కవిత తదితరులు పాల్గొన్నారుఅదేవిదంగా చీకటిగూడెం అంగన్వాడీ సెంటర్‌ను తనిఖీ చేసి ఆరోగ్యలక్ష్మి గురించి గర్భినిలకు ,బాలింతలకు సర్పంచ్ వివరించారు. అనంతరం అంగన్వాడీ పిల్లకు అందిస్తున్న ఫుడ్‌ను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీటీచర్ గీత,పాఠశాల టీచర్ సుశీల, పంచాయితి కార్యదర్శి రాంప్రసాద్ పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికి హక్కు పత్రాలు అందజేయాలి

త్రిపురారం,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

పోడు భూములు సాగుచేసుకుంటున్న అర్హులైన రైతులందరికి ప్రభుత్వం అటవీహక్కు పత్రాలను అందజేయాలని అదివాసి అధికార రాష్ట్ర కేంద్రకమిటీ సభ్యులు ధీరావత్ రవినాయక్ అన్నారు. సోమవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మూడావత్ రవినాయక్ అధ్యక్షతన సంఘం జిల్లా 6వ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవల ప్రకటించిన 11లక్షల ఎకరాలకు వెంటనే రైతులకు హక్కు పత్రాలు అందజేయాలన్నారు. పోడుభూముల వాస్తవ సాగు, అధికారులు ప్రభుత్వానికి అందించిన లెక్కలకు పొంతన లేదని, దరఖాస్తు చేసుకున్న ప్రతి గిరిజన రైతులకు పోడుభూముల హక్కు పత్రాలు అందజేయడంతో పాటు గిరిజన పంచాయతీల అభివృద్ధికి ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి 5కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా మూడావత్ రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్‌లతో పాటు 22మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు సపావత్ పాపానాయక్, కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి దైద శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోతు వినోద్‌నాయక్, ధనావత్ బాబునాయక్, ఎస్ఎఫ్ఐ నాయకులు కొర్ర సైదానాయక్, రమేష్, నరేష్, మత్రిబాయి, చిట్టిబాయి, నాగేశ్వర్‌రావు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ కమీటీ అధ్యక్షుడిగా దాచేపల్లి సుధాకర్



పెన్‌పహాడ్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:
మండల పరిధిలోని లింగాల గ్రామంలో కొలువై ఉన్న శ్రీ పారవ్తఇ సమేత రామలింగేశ్వర భక్త ఆంజనేయ స్వామి ఆలయ కమిటీని పురోహితులు, వేద పండితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన దాచేపల్లి సుధాకర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న శివరాత్రి వేడుకలు గ్రామ ప్రజలు, బక్తుల సహకారంతో ఘనంగా నిర్వహించనున్నామని తెలిపారు. ఆలయ పుననిర్మాణానికి దాతల సహకారాన్ని తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. తన ఎన్నిక పట్ల సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు చేత పురోహితులు ప్రమాణ స్వీకారం చేయించారు. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా నల్లపు శ్రీనివాసు, ప్రధాన కార్యదర్శిగా మామిడి వెంకన్న, కార్యదర్శిగా మజ్జికపు నర్సిరెడ్డి, కోశాదికారిగా బొల్లం నాగరాజు, సహాయ కార్యదర్శిగా ముదికొండ లక్ష్మీనర్సయ్య, గౌరవ సలహాదారులుగా సలిగంటి రమేష్, రణపంగ సాలయ్య, మరో 8 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ గార్లపాటి స్వర్ణ, మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, వార్డు నెంబర్ కొమ్మన బోయిన నాగరాజు, దాచేపల్లి నగేష్, ఏసురాజు దుర్గయ్య, రణపంగ దుర్గయ్య, లోడంగి రవి, నాగభూషణం, వెంకట్‌రాంరెడ్డి, బిక్షం గౌడ్, నరేష్, బట్టిపల్లి సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు విరాళాలు ఇవ్వండి



తుర్కపల్లి, ప్రభాతవార్త :
తుర్కపల్లి మండలంలోని దాత్తాయిపల్లి గ్రామంలో సీపీయం పార్టీ ప్రజా ఉద్యమాలకు ఇంటింటికి తిరిగి విరాళాలను సోమవారం సేకరించారు. ఈసందర్భంగా సీపీయం జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ .. యాదాద్రి భువనగిరి జిల్లాలో సీపీయం అనేక ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందని జిల్లా ఏర్పడిన ఏడేళ్ళ కాలంలో సామాగ్రిభివృద్ధి కోసం త్రాగు, సాగునీరు సాధన కోసం వ్యవసాయ కూలీ రైతాంగ సమస్యలు, మహిళా కార్మిక హక్కుల రక్షణ కోసం విద్య, వైద్యం ఉపాధి సదు పాయాలతో పాటు సామాజిక న్యాయం వృత్తి రక్షణ మూసి ప్రక్షాళన భూ నిర్వాసితుల సమస్యలపై ఉద్యమాలు చేశామని అన్నారు. ఏడు దశాబ్దాలుగా భారత రాజకీయ ముఖచిత్రాన్ని పరిశీలిస్తే రాజకీయ రంగం వ్యాపా మయమైందని కార్పొరేట్ శక్తులు సంపన్నవర్గాలు, రాజకీయాలను శాసిస్తున్నాయని, ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం బలపడి దేశ సంపదలు కాజస్తున్నాయని ప్రజా చైతన్యాన్ని దెబ్బతీసేందుకు అనైఖ్యతను సృష్టించేందుకు రాజకీయాలకు మతం, రంగు పూస్తున్నారని మనుపెన్నడూ లేని రీతిలో ఈ శక్తులు సమస్యలు సంక్షేమాన్ని వెనక్కినెట్టి ప్రజల బాగోద్వేగాలతో ఆటాడుకుంటున్నాయని అన్నారు. ఫెడరల్ సామ్యవాదం భావాలను బలహీన పరిచే పుట్టలు చేస్తున్నాయని, ఇది దేశ సమైఖ్యతకు సమగ్రతకు సవాలు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి పోతురాజు, జహంగీర్, మండల సీనియర్ నాయకులు కొక్కొండ లింగయ్య, దుర్గయ్య, మంత్రి నరసింహా, కళాకారులు, ఎండీ జహంగీర్, దార్ల శ్రవణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పడాల శ్రీనివాస్

తుర్కపల్లి ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బిచ్చల చంద్రయ్య అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపీ నాయకులు కోట విజయ్ 7వ వార్డుసభ్యులు, సోమొల్ల కరుణాకర్ 5 వార్డు సభ్యులు, నాయకులు, కుటుంబసభ్యులు బోయినీ క్రిష్ణయ్య, బాంద్రా శేఖర్, కోట పవన్, కోట జాన్సన్, బిచ్చల బాలనర్సయ్య, బిచ్చల మధు, నర్సింహులు, ఈదులకంటి చింటూ బిచాల భాను, కిసరి ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

వలిగొండ, ప్రభాతవార్త :
గ్రామ ప్రజలంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని కంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని సర్పంచ్ కీసాల్ల ఉపేంద్రసత్తిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గోపరాజుపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వేములకొండ ఆధ్వర్యంలో కంటి వెలుగు ప్రోగ్రాంను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఏనుగుల ఐలయ్య, వార్డుమెంబర్లు చిల్లరస్వామి, వల్లపు శేఖర్, కో.ఆప్షన్ మెంబర్ సలిగంజి వీరస్వామి, సంఘిపెట్టి చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, కంటి వెలుగు బృందం గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

మోత్కూరు, ప్రభాతవార్త :
ప్రతి సోమవారం శ్రీభవానీ రామలింగేశ్వరస్వామి దేవస్థానం కమిటీ – మోత్కూరు ఆధ్వర్యంలో నిర్వహించపబడుతున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ కో.ఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహా, శైలజ దంపతుల పెద్ద కుమారుడు అరవింద్ గౌడ్–జ్యోత్స్న పెళ్ళిరోజు సందర్భంగా ఆ దంపతుల సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించబడిందని దేవస్థాన కమిటీ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో దంపతులతో కేక్ కట్ చేయించి పూలదండలు మార్పించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గుండగొని రామచంద్రుగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు కోలా శ్రీను, ఉయ్యాల అంజయ్య, బీసు యాదగిరి, కోమటి మత్స్యగిరి, బయ్యాని రాజు, మర్రి ఆనందం, లోడే యాదగిరి, తొట్ల యాదయ్య, అన్నెపు నర్సింహా, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం హయంలోనే అభివృద్ధి

## టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం పల్లెల అభివృద్ధితోనే సాధ్యమని గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో గ్రామాలను అభివృద్ధి చేయడం జరగిందని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒరిగిందేమీ లేదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా పటేల్ రమేష్‌రెడ్డి చేపట్టిన మహాపాదయాత్ర సోమవారం సూర్యాపేట మండలంలోని సపావత్ తండా నుండి రేఖ్యా తండా రామన్నగూడెం మీదుగా బాలెంల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా పటేల్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ మీ అండదండలతో సూర్యాపేట శాసనసభ్యులుగా గెలిచి మీ అభివృద్ధి సంక్షేమ కోసం నిరంతరం పనిచేస్తూ రుణం తీర్చుకుంటానని ప్రజలను ఉద్దేశించి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, సూర్యాపేట పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు శ్రీనివాస్, బాలెంల గ్రామ సర్పంచ్ రామసాని రమేష్‌నాయుడు, కుప్పిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిలుక ఆనంద్, రామన్నగూడెం ఉపసర్పంచ్ రామకృష్ణ, వేణురెడ్డి, మామిడి రవి, షఫీ ఉల్లా, స్వామి నాయుడు, నామ ప్రవీణ్, గోపాల్‌రెడ్డి, పారుక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డిపై ఆరోపణలు తగవు

## -పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి


వలిగొండ, ప్రభాతవార్త :



వలిగొండ మండలాన్ని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి పెద్ద ఎత్తున ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకువచ్చి మండలాన్ని అభివృద్ధి చేస్తుంటే కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక ఎమ్మెల్యేను విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని వలిగొండ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి సోమవారం ఒక ప్రకటన ద్వారా ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే భువనగిరి ఎంపీగా గెలిచిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా నిధులు తీసుకురావాలని, అలాగే ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు అనేవి ఈ రాష్ట్రం నుండి అనేక టాక్స్‌ల ద్వారా, జీఎస్టీల ద్వారా కేంద్రానికి ఆదాయం పోవడం జరుగుతుందని, తిరిగి మన వాటా ద్వారా వచ్చే నిధులతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ఒకటి మన రాష్ట్రం యొక్క నిధులు కేంద్రానికి వెళ్ళి మళ్ళీ కేంద్రం నుండి మన రాష్ట్రానికి న్యాయంగా రావాల్సిన నిదులు ఈ నిధులు ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి ద్వారా మంజూరు కావడం జరిగిందని, ఇది ఓర్వలేని కొందరు కావాలనే అసత్య ప్రచారాలు చేస్తూ విమర్శించడం వారి అవివేకానికి నిదర్శనం అని దుయ్యబట్టారు.

# పీఏసీఎస్ వైస్ చైర్మన్‌ను సన్మానించిన కొండాపూర్ గ్రామస్తులు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన కొంద్ర ముత్యాలు పీఏసీఎస్ వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా సోమవారం కొండాపూర్ గ్రామస్తులు ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గోనె జహంగీర్, టిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలు గోనె శోభ, మాజీ సర్పంచ్ సింగం వెంకటేష్, గ్రామస్తులు ఒర్సు భిక్షపతి, చాకలి మహేష్, తాళ్ళ వెంకటేష్, గోనె విజయ్, ముత్యాల మధు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో... నామాపురం ఉన్నత పాఠశాల

## నామా(పురం)మాత్రం చెట్ల కిందే చదువులు

మర్రిగూడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని అధికారులు, ప్రజాప్రతినిధులు నామమాత్రంగానే గ్రామాల్లో ఫోటోలకు ఫోజులిస్తూ ప్రజాభివృద్ధిని నీరుగారుస్తూ నిర్లక్ష్య దారిలో వ్యవహరిస్తున్నారన్న సంఘటనకు విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం మండలంలోని నామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్పష్టంగా కనిపిస్తుంది. సర్వే నెంబర్ 424లో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో మొదటి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి విద్యార్థులకు గదులు లేకపోవడంతో చెట్ల కిందే ఉపాధ్యాయులు విద్యను భోదిస్తున్నారు. ఉన్నత పాఠశాలలో 82 మంది విద్యా ర్థులకు గాను ఏడుగురు ఉపాధ్యా యులు విధులు నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు 9.2 జిపిఎ తో ఏడుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కాగా ప్రతి తరగతికి గది ఎండా వానాకు ప్రభుత్వం చేపట్టిన నియమ నిబంధనలకు విరుద్దంగా ఉన్నత పాఠశాలలో నాలుగైదు గదులు మాత్రమే ఉండడం విశేషం. గత 20 సంవత్సరాలకు పైగా నిర్మించిన ఓ భవనం అర్ధాంతరంగా అసంపూర్ణంగా నిలిచిపోవడం మరో దుస్థితి. మర్రిగూడ మండలంలో కుగ్రామంగా నామాపురం గ్రామం ఉండడం ప్రజల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామ నాయకులు సహకరించకపోవడం దురదృష్టకరం. స్వార్థం కోసం పార్టీలు మారినా అభివృద్ధిని మాత్రం మరిచారు. ఎంత మంది సర్పంచ్‌లు వచ్చినా గ్రామ విద్యార్థుల భవిష్యత్‌పై మాత్రం దృష్టి సారించకపోవడం దురదృష్టకరమని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు. తమ విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపి అభివృద్ధిపథంపై టిఆర్ఎస్ ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలని విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు. ఇందుర్తి, కొట్టాల, నామాపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు ఆ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఆ గ్రామ ప్రజలు, అధికారుల నిర్లక్ష్యం వలన ఇప్పటికీ అదే సర్వే నెంబర్‌లో నాలుగు ఎకరాల భూమిని పరిసర ప్రాంతాల ప్రజలు కబ్జా చేయడం గమనార్హం. రెవిన్యూ అధికారులు సైతం లంచాలకు మరిగి కబ్జాకోరులకు వంత పలుకుతున్నారనేది గ్రామస్తుల వాదన. పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలు, ప్రహరీగోడ నిర్మాణం లేకపోవడం పట్ల విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు ఎన్నో ప్రయాసల కోర్చి విద్యభోదించినప్పటికీ గదులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరో వాదన. అయితే గతంలో జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి నిధులతో అన్ని గ్రామాల పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ విషయంపై జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా తక్షణం నామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో అసంపూర్ణంగా ఉన్న గదిని గానీ, కొత్త గదిని నిర్మించి విద్యార్థులకు అంద జేయాల్సిన అవసరం ఉందని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఉన్నత పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ వీరమళ్ల శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ అదనపు గదిని నిర్మించి మరుగు దొడ్లు, మూత్రశాలల గదుల తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అయితే ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా నామాపురం గ్రామం నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలంలో విలీనమైంది. అయినప్పటికీ మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి జాబితాలో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న నామాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం చోటుచేసుకోవడం గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గ్రామ అభివృద్ధిలో భాగంగా పాఠశాల అభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్‌ను వివరణ కోసం పలుమార్లు ప్రభాతవార్త ఫోన్‌లో, ఇంటి వద్ద ప్రయత్నం చేయగా విలేకరులకు అందుబాటులో లేకపోవడం సర్పంచ్ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనం. నేడు సర్వసభ్య సమావేశంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాఠశాల విద్యార్థుల అభు ్యన్నతికై చర్చించాల్సిన అవసరం ఉందని, తక్షణమే అదనపు గది నిర్మాణాన్ని చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

## గూడూరులో మంత్రి జగదీష్‌రెడ్డి ప్రత్యేక పూజలు

బీబీనగర్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కెతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో ఉమామహేశ్వర ప్రసన్నాంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాల్లో భాగంగా సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆద్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, అనంతరం ఆల యంలో ప్రతిష్టించిన విగ్రహాలను ఆయన పరి శీలించారు. ఆయన వెంట జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్, బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, సర్పంచు గడ్డం బాల్‌రెడ్డి, గూడూరు నరోత్తంరెడ్డి, రాచమల్ల శ్రీనివాస్, తంతరపల్లి అంజయ ్య, జాన సత్యనారాయణ, బాల బోయిన బాలప్రసాద్, బింగి శ్రీనివాస్, సోము రమేష్, నర్సి రెడ్డి తదితరులున్నారు.





## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### దేవరకొండ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్

డిండి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

మన ఊరు మన బడి పథకంతో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి పాఠశాలలను బలోపేతం చేస్తుందని దేవరకొండ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో రూ.20,66000 లతో పాఠశాలలో మన ఊరు మనబడి మొదటి విడత కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు అంబ్కేదర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీత జనార్ధన్‌రావు, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, ప్యాక్స్ చైర్మన్లు తూం నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించుకోవాలి

### ఆర్థిక అక్షరాస్యత 2కె వాక తాన్‌ను ప్రారంభించిన కలెక్టర్ యస్. వెంకట్‌రావు



సూర్యాపేట, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

సమాజంలో ప్రతి ఒక్కరు ఆర్థిక అక్షరాస్యతను పెంపొందిచుకోవాలని జిల్లా కలెక్టర్ యస్. మోహన్‌రావు అన్నారు. ఆర్బిఐ ఫైనాన్షియల్ లిటరసీ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక ట్యాంక్బండ్ బతుకమ్మ చౌరస్తా నుంచి గాంధీ పార్క్ వరకు లీడ్ బ్యాంకు మేనేజర్ చింతల బాపూజీ అద్యక్షతన చేపట్టిన 2కె వాకతాన్‌ను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడుతూ బ్యాంకు ఉద్యోగులు వినియోగదారులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ అన్నారు. బ్యాంకులు అందిస్తున్న రుణాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని సకాలంలో చెల్లించి అభివృద్ధిలోకి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ టీ. కృష్ణమోహన్, డీఎస్‌పీ నాగభూషణం, డియఫ్ఓ సతీష్, మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డి, ఏడిఏ రామారావు, డివైఎస్ఓ వెంకటరెడ్డి, స్బిఐ కో ఆపరేటివ్, యాక్సిస్ బ్యాంకులతో పాటు వివిధ బ్యాంకుల ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్‌విఆర్ ల్యాబ్‌లో జరిగిన ప్రమాదంపై అధికారులు నిజాలను బహిర్గత పరచాలి

### -సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం డిమాండ్

భూదాన్ పోచంపల్లి, ప్రభాతవార్త :

పోచంపల్లి మండలం పరిధిలోని దోతిగూడెం గ్రామంలో గల ఎస్‌విఆర్




ల్యాబ్‌లో జరిగిన ప్రమాదంపై సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కంపెనీని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. పరిశ్రమ లోపలికి వెళ్ళడం కోసం ప్రయత్నిస్తే అనుమతించడం లేదని, దీనిని బట్టి పరిశ్రమలో పెద్ద ప్రమాదం జరిగినట్టు అర్ధమవుతుందని స్పష్టం చేశారు. తక్షణమే ఫ్యాక్టరీ అధికారులు కార్మిక శాఖ అధికారులు పరిశ్రమల సందర్శించి పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంపై నిజనిజాలు నిగ్గుతేల్చాలని, ఎంతమంది కార్మికులు ప్రమాదంలో గాయపడ్డారు. వారి వివరాలను పేర్లతో సహా బహిర్గత పరిచాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల కార్మికులు 90 పైగా పరిశ్రమలో పనిచేస్తున్నారని ఎవరికి ఎం జరిగిందని సమాచారం కార్మికుల్లో గాని గ్రామంలో గాని తెలియదని అందుకే వాస్తవాలను నిగ్గుతెల్చే బాధ్యత అధికారులదేనని, తక్షణమే స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే పరిశ్రమలు ఇప్పటికే నాలుగోసారి అగ్నిప్రమాదం జరిగిందని, అయినప్పటికి అధికారులు పరిశ్రమలో ఉన్న లోటుపాట్లపై చర్యలు తీసుకోవట్లేదని, ఇలాంటి ఘట్టం పునరావృతమవుతున్న ఎందుకు ప్రభుత్వం స్పందించడం లేదని ప్రశ్నించారు. లేనియెడల సీఐటీయూ ఆధ్వర్యంలో పరిశ్రమ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీయం మండల కార్యదర్శి సీఐటీయూ మాజీ మండల కన్వీనర్ ప్రసాదం విష్ణు, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, తదితరులు పాల్గొన్నారు.